रजिस्ट्री सं. डी-२२१
**Registered No. D-221**
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. ११.००
**Price Rs. 11.00**
మూల్యము : రూ. 11.00

# भारत का राजपत्र
# The Gazette of India

భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

**भाग XVI अनुभाग 1**

**Part XVI Section 1**

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురించబడినది


| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | सोमवार | ३ डिसंबर, २०१८/०८ | कात्तिक | खंण्ड २५ |
| **No.1** | **New Delhi** | **Manday** | **3 December, 2018/08** | **Karthika** | **Vol. 25** |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 3 డిశంబర్, 2018/08 | కార్తీక | సంపుటము 25 |


MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 30th October, 2018/Chaitra, 1940 Vilambi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Government Securities Act, 2006 [Act No.38 of 2006], (2) The Maintenance and Welfare of Parents and Senior Citizens Act, 2007 [Act No.56 of 2007], (3) The Foreign Contribution (Regulation) Act, 2010 (Act No.42 of 2010) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) ప్రభుత్వ ప్రతిభూతుల చట్టము, 2006 (2006లోని 38వ చట్టము), (2) తల్లిదండ్రుల మరియు వయోవృద్ధ పౌరుల భరణ పోషణ మరియు సంక్షేమ చట్టము, 2007 (2007లోని 56వ చట్టము), (3) విదేశీ అంశదాయముల (క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 42వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# విదేశీ అంశదాయముల (క్రమబద్ధీకరణ) చట్టము, 2010

(2010 లోని 42వ చట్టము)

[26 సెప్టెంబరు, 2010]

కొందరు వ్యక్తులు లేదా అసోసియేషనులు లేదా కంపెనీల ద్వారా విదేశీ అంశదాయము లేదా విదేశీ ఆతిథ్యమును అంగీకరించుట మరియు వినియోగించుటను క్రమబద్ధం చేయుటకును మరియు వాటిని జాతీయ హితమునకు హానికరమైన ఏవేని కార్యక్రమములలో అంగీకరించుట మరియు వినియోగించుటను నిషేధించుటకును మరియు వాటికి సంబంధించిన లేక ఆనుషంగికమైన విషయములను ఏకీకరించుటకైన శాసనమును చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యపు అరవై ఒకటవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

## అధ్యాయము - I

## ప్రారంభిక

సంగ్రహ నామము, విస్తరణ, వర్తింపు మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును విదేశీ అంశదాయముల (క్రమబద్ధీకరణ) చట్టము, 2010 అని పేర్కొన వచ్చును.

(2) ఇది యావత్ భారత దేశమునకు విస్తరించును, ఇది ఈ క్రింది వాటికి కూడా వర్తించును-

(ఎ) భారత దేశము వెలుపల గల భారత పౌరులు; మరియు

(బి) భారతదేశములో రిజిస్టరు చేయబడిన లేదా నిగమిత మొనర్చబడి భారతదేశము వెలుపలగల కంపెనీల లేదా నిగమ నికాయముల సహసంబంధ శాఖలు లేదా అనుబంధ సంస్థలు.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును:

అయితే, ఈ చట్టపు వేరు వేరు నిబంధనలకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును మరియు ఈ చట్టము ప్రారంభమునకు ఏదేని అట్టి నిబంధనకు గల ఏదేని నిర్దేశమును, ఆ నిబంధన అమలులోనికి వచ్చుటకు గల నిర్దేశముగా భావించుకొనవలెను.

నిర్వచనములు.

2.(1) ఈ చట్టములో సందర్భమును బట్టి వేరు అర్థము ఉన్ననే తప్ప,-

1860లోని 21వది.

(ఎ) "అసోసియేషను" అనగా నిగమిత మొనర్చబడినను లేదా లేకున్నను భారత దేశములో కార్యాలయమును కలిగి ఉన్న వ్యక్తుల అసోసియేషను అని అర్థము. ఇందులో సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 క్రింద రిజిస్టరు అయినను లేదా కాకున్నను ఒక సంఘము చేరిఉండును మరియు ఏ పేరుతో పిలువబడినను ఏదేని ఇతర వ్యవస్థాపన చేరి ఉండును;

(బి) "విదేశీ మారకంలో ప్రాధీకృతుడైన వ్యక్తి" అనగా విదేశీ మారక నిర్వహణ చట్టము 1999 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (సి)లో నిర్దేశించబడిన ప్రాధికృత వ్యక్తి అని అర్థము;

1999లోని 42వది.

(సి) "బ్యాంకు" అనగా బ్యాంకింగు క్రమబద్ధీకరణ చట్టము, 1949 యొక్క 5వ పరిచ్ఛేదపు ఖండము (సి)లో నిర్దేశించబడిన బ్యాంకింగు కంపెనీ అని అర్థము;

1949లోని 10వది.

(డి) "ఎన్నిక కొరకు అభ్యర్థి" అనగా ఏదేని శాసన మండలికి ఎన్నిక కొరకు అభ్యర్థిగా తగురీతిగా నామ నిర్దేశితుడైన వ్యక్తి అని అర్థము;

(ఇ) "ధ్రువపత్రము" అనగా 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద మంజూరు చేయబడిన ధ్రువపత్రము అని అర్థము;

(ఎఫ్) "కంపెనీ" అను పదమునకు, ఆదాయపు పన్ను చట్టము, 1961 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (17) క్రింద దానికి ఒసగబడిన అర్థమునే కలిగి ఉండును;

1961లోని 43వది.

(జి) "విదేశీ కంపెనీ" అనగా భారతదేశము వెలుపల నిగమిత మొనర్చబడిన ఏదేని కంపెనీ లేదా అసోసియేషను లేదా వ్యక్తుల నికాయము అని అర్థము; మరియు ఇందులో -

(i) కంపెనీల చట్టము, 1956 యొక్క 591వ పరిచ్ఛేదపు భావము క్రిందికి వచ్చు విదేశీ కంపెనీ;

1956లోని 1వది.

(ii) విదేశీ కంపెనీకి అనుబంధంగా ఉన్న కంపెనీ;

(iii) ఉప ఖండము (i)లో నిర్దేశించబడిన విదేశీ కంపెనీ యొక్క లేదా ఉప ఖండము (ii)లో నిర్దేశించబడిన కంపెనీ యొక్క రిజిస్ట్రీకృత కార్యాలయము లేదా ప్రధాన వ్యాపార స్థలము;

(iv) బహుళ జాతి కార్పొరేషను

-చేరి ఉండును.

<u>విశదీకరణ</u>:- ఈ ఉప ఖండము నిమిత్తము విదేశములో లేదా రాజ్య క్షేత్రములో నిగమిత మొనర్చబడిన కార్పొరేషనును బహుళ జాతి కార్పొరేషనుగా భావించుకొనవలెను. అయితే అట్టి కార్పొరేషను-

(ఎ) రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశములలో లేదా రాజ్య క్షేత్రములలో అనుబంధ లేదా శాఖ లేదా వ్యాపార స్థలమును కలిగి ఉండవలెను; లేదా

(బి) రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశములు లేదా రాజ్య క్షేత్రములలో వ్యాపారమును కొనసాగించవలెను లేదా ఇతర విధముగా వ్యవహారములను నిర్వహించవలెను;

(హెచ్) "విదేశీ అంశదాయము" అనగా ఏదేని విదేశీ వనరు ద్వారా,-

(i) స్వంత ఉపయోగము నిమిత్తము ఒక వ్యక్తికి బహుమతిగా ఇచ్చిన వస్తువు కానట్టియు, అట్లు ఇవ్వబడిన తేదీ నాటికి భారతదేశములో దాని మార్కెటు విలువ ఆయాసమయములందు కేంద్ర ప్రభుత్వముచే ఈ విషయములో చేయబడిన నియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి మొత్తమునకు మించనట్టి విలువ కలిగిన ఏదేని వస్తువుగా;

(ii) భారతీయ లేదా విదేశమునకు చెందిన ఏదేని కరెన్సీగా;

1956లోని 42వది. (iii) ప్రతిభూతుల కాంట్రాక్టుల (క్రమబద్ధీకరణ) చట్టము, 1956 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్)లో నిర్వచించబడిన ఏదేని ప్రతిభూతిగా మరియు

1999లోని 42వది. ఇందులో విదేశీ మారక నిర్వహణ చట్టము, 1999 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఒ)లో నిర్వచించబడిన ఏదేని విదేశీ ప్రతిభూతి చేరి ఉండును.

- చేసిన విరాళము, బట్వాడా లేదా అంతరణ అని అర్థము.

<u>విశదీకరణ 1:-</u> ఈ ఖండములో నిర్దేశించబడిన ఏదేని వస్తువు, కరెన్సీ లేదా విదేశీ ప్రతిభూతిని ఎవరేని వ్యక్తి, ఏదేని విదేశీ వనరు ద్వారా నేరుగా గాని ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తుల నుండిగాని స్వీకరించిన విరాళము, బట్వాడా లేదా అంతరణను కూడా ఈ ఖండపు భావము క్రిందికి వచ్చు విదేశీ అంశదాయముగా భావించబడవలెను.

<u>విశదీకరణ 2:-</u> 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ఏదేని బ్యాంకులో డిపాజిటు చేయబడిన విదేశీ అంశదాయముపై పొందిన వడ్డీ లేదా విదేశీ అంశదాయము నుండి పొందిన ఏదేని ఇతర ఆదాయమును లేదా వడ్డీని కూడా ఈ ఖండపు భావము క్రిందికి వచ్చు విదేశీ అంశదాయముగా భావించ వలసి ఉండును.

<u>విశదీకరణ 3:-</u> ఎవరేని వ్యక్తి, భారతదేశములోని ఏదేని విదేశీ వనరు నుండి ఫీజు రూపంలో (విదేశీ విద్యార్థి నుండి భారత దేశములోని విద్యా సంస్థ వసూలు చేసిన ఫీజుతోసహా) లేదా అట్టి వ్యక్తి భారత దేశములోగాని లేదా వెలుపలగాని తన వ్యాపారము, వర్తకము లేదా వాణిజ్యము యొక్క సాధారణ వ్యవహారము లలో అందజేసిన వస్తువులు లేదా సేవలకుగాను అయిన ఖర్చు నిమిత్తం స్వీకరించిన ఏదేని మొత్తమును లేదా అట్టి ఫీజు లేదా ఖర్చు నిమిత్తము విదేశీ వనరు ఏజెంటు నుండి స్వీకరించిన ఏదేని అంశదాయమును ఈ ఖండపు భావము క్రిందికి వచ్చు విదేశీ అంశదాయము యొక్క నిర్వచనము నుండి మినహాయించవలెను.

(ఐ) "విదేశీ ఆతిథ్యము" అనగా కేవలం యాదృచ్ఛికమైనదే కాకుండా ఏదేని విదేశము లేదా రాజ్య క్షేత్రమునకు ప్రయాణ ఖర్చులు లేదా ఉచిత భోజన, ఆవాస వసతి, రవాణా లేదా వైద్య చికిత్స కొరకు విదేశీ వనరు ద్వారా ఒక వ్యక్తికి నగదు లేదా వస్తు రూపంలో సమకూర్చుటకైన ఏదేని ప్రతిపాదన అని అర్థము;

(జె) "విదేశీ వనరు" అను దానిలో,-

(i) ఏదేని విదేశ లేదా రాజ్య క్షేత్రము యొక్క ప్రభుత్వము మరియు అట్టి ప్రభుత్వపు ఏదేని ఏజెన్సీ;

(ii) ఐక్యరాజ్య సమితి లేదా వానియొక్క ఏవేని ప్రత్యేక విషయముల కలిగిన ఏజెన్సీలు కానట్టి ఏదేని అంతర్జాతీయ ఏజెన్సీ, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి లేదా ఈ విషయములో కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ఏదేని ఇతర ఏజెన్సీ;

(iii) విదేశీ కంపెనీ;

(iv) విదేశములో లేదా రాజ్య క్షేత్రములో నిగమితమొనర్చబడిన, విదేశీ కంపెనీ కానట్టి కార్పొరేషను;

(v) ఖండము (జి) యొక్క ఉప ఖండము (iv)లో నిర్దేశించబడిన బహుళజాతి కార్పొరేషను;

1956లోని 1వది.

(vi) కంపెనీల చట్టము, 1956 యొక్క భావము క్రిందికి వచ్చు కంపెనీ అయి ఉండి మరియు ఈ క్రింది వాటిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువగా, ఒకరిగా గాని లేదా సమిష్టిగాగాని వాటా మూలధనములో సగమునకు మించిన నామమాత్రపు విలువ కలిగియుండవలెను, అవేవనగా:-

(ఏ) విదేశీ లేదా రాజ్య క్షేత్రము యొక్క ప్రభుత్వము;

(బీ) విదేశీ లేదా రాజ్య క్షేత్రము యొక్క పౌరులు;

(సీ) విదేశము లేదా రాజ్య క్షేత్రములో నిగమిత మొనర్చబడిన కార్పొరేషన్లు;

(డీ) విదేశము లేదా రాజ్య క్షేత్రములో రూపొందించబడిన లేదా రిజిస్టరు చేయబడిన (నిగమిత మొనర్చబడినను కాకున్నను) ట్రస్టులు, సంఘములు లేదా ఇతర వైయక్తికుల అసోసియేషనులు;

(ఈ) విదేశీ కంపెనీ;

(vii) ఏదేని విదేశము లేదా రాజ్య క్షేత్రములోని కార్మిక సంఘమున, అది అట్టి విదేశము లేదా రాజ్య క్షేత్రములో రిజిస్టరు చేయబడినను లేదా కాకున్నను;

(viii) ఏ పేరుతో పిలువబడినప్పటికిని విదేశీ ట్రస్టు లేదా విదేశీ స్థాపన లేదా అట్టి ట్రస్టు లేదా స్థాపన ప్రధానముగా విదేశము లేదా రాజ్య క్షేత్రము ద్వారా ఆర్థిక సహాయము చేయబడినదై ఉండవలెను;

(ix) భారతదేశము వెలుపల రూపొందిన లేదా రిజిస్టరు చేయబడిన ఒక సంఘము, క్లబ్బు లేదా ఇతర వైయక్తికుల అసోసియేషను;

(x) విదేశీపౌరుడు;

(కె) "శాసన మండలి" అనగా:-

(ఏ) పార్లమెంటు యొక్క ఏదైన ఒక సదనము;

(బీ) రాజ్య శాసన సభ లేదా ఒక రాజ్య విషయములో శాసనపరిషత్తు కలిగి ఉన్న యెడల దాని ఉభయ సభలలో ఏదైన ఒక శాసనమండలి;

1963లోని 20వది. (సీ) సంఘ రాజ్య క్షేత్రముల ప్రభుత్వ చట్టము, 1963 క్రింద ఏర్పాటు చేయబడిన సంఘ రాజ్య క్షేత్రపు శాసనసభ;

1992లోని 1వది. (డీ) ఢిల్లీ రాజ్య క్షేత్రపు జాతీయ రాజధాని ప్రభుత్వ చట్టము, 1991లో నిర్దేశపరచ బడిన ఢిల్లీ రాజ్య క్షేత్ర జాతీయ రాజధాని కొరకైన శాసనసభ;

(ఈ) సంవిధానము యొక్క 243పీ అనుచ్ఛేదపు ఖండము (ఇ)లో నిర్వచించ బడినట్లుండు పురపాలిక;

(ఎఫ్) సంవిధానము యొక్క 6వ అనుసూచిలో నిబంధించబడినట్లుగా అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం రాజ్యములలోని జిల్లా పరిషత్తులు మరియు ప్రాంతీయ పరిషత్తులు;

(జీ) సంవిధానము యొక్క 243వ అనుచ్ఛేదపు ఖండము (డి)లో నిర్వచించ బడినట్లుండు పంచాయతీ; లేదా

(హెచ్) కేంద్ర ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఏదేని ఇతర ఎన్నుకొనబడిన నికాయము;

(ఎల్) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచిత" అను పదమును తదనుసారముగా అన్వయించుకొన వలెను;

(ఎమ్) "వ్యక్తి" అను పదములో-

(i) వైయక్తిక వ్యక్తి;

(ii) హిందూ అవిభక్త కుటుంబము;

(iii) అసోసియేషను;

1956లోని 1వది. (iv) కంపెనీల చట్టము, 1956 యొక్క 25వ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరు చేయబడిన కంపెనీ;

చేరియుండును.

(ఎన్) "రాజకీయ పార్టీ" అనగా -

1951లోని 43వది. (i) భారతదేశ వైయక్తిక పౌరుల అసోసియేషను లేదా నికాయము-

(ఏ) ప్రజాప్రాతినిధ్య చట్టము, 1951 యొక్క 29-ఏ పరిచ్ఛేదము క్రింద భారత ఎన్నికల కమీషను వద్ద రాజకీయ పార్టీగా రిజిస్టరు చేయబడు; లేదా

(బీ) ఏదేని శాసనమండలి ఎన్నిక కొరకు అభ్యర్థులను నిలబెట్టి కాని ఎన్నిక చిహ్నముల (ప్రత్యేకింపు మరియు కేటాయింపు) ఉత్తర్వు, 1968 క్రింద రిజిస్టరు చేయబడని లేదా రిజిస్టరు చేయుటకు భావించబడని;

(ii) ప్రస్తుతము అమలులో ఉన్నట్టి 2002 ఆగస్టు 8వ తేదీ గల భారత ఎన్నికల కమీషను యొక్క అధిసూచన నెం.56/జే&కే/02నకు గల పట్టిక-1 మరియు పట్టిక-2 యొక్క నిలువు గడి 2లో పేర్కొనబడిన రాజకీయ పార్టీ;

అని అర్థము.

(ఒ) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(పి) "విహిత ప్రాధికారి" అనగా ఈ చట్టము క్రింద కేంద్రప్రభుత్వముచే చేయబడిన నియమముల ద్వారా అట్లు నిర్దిష్టపరచబడినట్టి ప్రాధికారి అని అర్థము;

(క్యూ) "రిజిస్ట్రీకృత వార్తా పత్రిక" అనగా ప్రెస్సు మరియు పుస్తకముల రిజిస్ట్రీకరణ

1867లోని 25వది చట్టము, 1867 క్రింద రిజిస్టరు చేయబడిన వార్తాపత్రిక అని అర్థము;

1956లోని 1వది. (ఆర్) "బంధువు" అనుపదము కంపెనీల చట్టము, 1956 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (41)లో దానికి ఇవ్వబడిన అర్థమును కలిగి ఉండును;

1934లోని 2వది. (ఎస్) "అనుసూచిత బ్యాంకు" అను పదము భారతీయ రిజర్వు బ్యాంకు చట్టము, 1934 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఇ) క్రింద దానికి ఒసగబడిన అర్థమును కలిగి ఉండును;

(టి) "అనుబంధ" మరియు "సహసంబంధ" అను పదములు కంపెనీల చట్టము,

1956లోని 1వది. 1956లో వరుసగా వాటికి ఒసగబడిన అర్థములనే కలిగి ఉండును;

1926లోని 16వది. (యు) "కార్మిక సంఘము" అనగా కార్మిక సంఘముల చట్టము, 1926 క్రింద రిజిస్టరు చేయబడిన కార్మిక సంఘము అని అర్థము;

(2) ఈ చట్టములో ఉపయోగించబడి మరియు నిర్వచించబడని పదములు మరియు పదబంధములు ప్రజా ప్రాతినిధ్య చట్టము, 1950 లేదా ప్రజాప్రాతినిధ్య చట్టము, 1951 లేదా విదేశీ మారక యాజమాన్య చట్టము, 1999లలో వరుసగా ఆయా చట్టములలో నిర్వచింపబడి వాటికి ఒసగబడిన అర్థములనే కలిగి ఉండును.

1950లోని 43వది
1951లోని 43వది
1999లోని 42వది.

## అధ్యాయము - II

## విదేశీ అంశదాయము మరియు విదేశీ ఆతిథ్యమును క్రమబద్ధము చేయుట

విదేశీ అంశదాయమును అంగీకరించుటపై నిషేధము.

3.(1) ఈ క్రింది వారు ఎవరైనను విదేశీ అంశదాయమును అంగీకరించరాదు-

(ఎ) ఎన్నిక కొరకైన అభ్యర్థి;

(బి) రిజిస్ట్రీకృత వార్తాపత్రిక యొక్క విలేఖరి, శీర్షికా రచయిత, వ్యంగ్య చిత్రకారుడు, సంపాదకుడు, యజమాని, ముద్రణదారు లేదా ప్రచురణ కర్త;

(సి) న్యాయాధీశుడు, ప్రభుత్వ ఉద్యోగి లేదా ప్రభుత్వము యాజమాన్యము వహించు లేదా నియంత్రించు ఏదేని కార్పొరేషను లేదా ఏదేని ఇతర నికాయము యొక్క ఉద్యోగి;

(డి) ఏదేని శాసనమండలి సభ్యుడు;

(ఇ) రాజకీయ పార్టీ లేదా దాని యొక్క కార్యనిర్వాహకుడు;

(ఎఫ్) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కేంద్ర ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడు రాజకీయ స్వభావము గల వ్యవస్థ;

2000లోని 21వది.

(జి) సమాచార సాంకేతిక చట్టము, 2000 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఆర్)లో నిర్వచించబడినట్లుగా ఏదేని ఎలక్ట్రానిక్ పద్ధతి లేదా ఏదేని ఇతర ఎలక్ట్రానిక్ ప్రరూపము ద్వారా శ్రవణ వార్తలు లేదా శ్రవణదృశ్య వార్తలు లేదా వర్తమాన వార్తా వ్యవహారముల కార్యక్రమములను రూపొందించుట లేదా ప్రసారముచేయుటలో నిమగ్నమైన అసోసియేషను లేదా కంపెనీ లేదా ఏదేని ఇతర ప్రజా బాహుళ్య సమాచార వ్యవస్థ విధానము;

(హెచ్) ఖండము (జి)లో నిర్దేశించబడిన అసోసియేషను లేదా కంపెనీ యొక్క విలేఖరి లేదా శీర్షికా రచయిత, వ్యంగ్య చిత్రకారుడు, సంపాదకుడు, యజమాని.

1956లోని 1వది.

విశదీకరణ:- ఖండము (సి) మరియు 6వ పరిచ్ఛేదములోని పదబంధము "కార్పొరేషను" అనగా ప్రభుత్వము యాజమాన్యము వహించు లేదా నియంత్రించు కార్పొరేషను అని అర్థము మరియు కంపెనీల చట్టము, 1956 యొక్క 617వ పరిచ్ఛేదములో నిర్వచించబడిన ప్రభుత్వ కంపెనీ చేరి ఉండును.

(2)(ఎ) భారత దేశములో నివసించే ఏ వ్యక్తియు మరియు భారత దేశము వెలుపల నివసించే ఏ భారత పౌరుడును ఏదేని విదేశీ అంశదాయమును అంగీకరించరాదు లేదా ఏదేని రాజకీయ పార్టీ తరఫున లేదా ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ఎవరేని వ్య. తరఫున లేదా రెండింటి తరఫున విదేశీ వనరు నుండి ఏదేని కరెన్సీని పొందరాదు లేద పొందుటకు ఒప్పుకొనరాదు;

(బి) భారత దేశములో నివసించే ఏ వ్యక్తియు ఏదేని విదేశీ వనరు నుండి అంగీకరించిన ఏదేని భారతీయ లేదా విదేశీయ కరెన్సీని ఎవరేని వ్యక్తి అట్టి కరెన్సీని ఏదేని రాజకీయపార్టీకి లేదా ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ఎవరేని వ్యక్తికి లేదా రెండింటికి బట్వాడా చేయదలచినాడని తనకు తెలిసిన లేదా విశ్వసించుటకు సబబైన కారణమున్న యెడల అట్టి ఇతర వ్యక్తికి బట్వాడా చేయరాదు.

(సి) భారతదేశము వెలుపల నివసించే భారతదేశపు ఏ పౌరుడుగాని, ఏదేని విదేశీ వనరు నుండి అంగీకరించిన భారతీయ లేదా విదేశీయ కరెన్సీ దేనినైనను-

(i) ఏదేని రాజకీయ పార్టీకి లేదా ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ఎవరేని వ్యక్తికి లేదా రెండింటికి; లేదా

(ii) ఎవరేని ఇతర వ్యక్తి అట్టి కరెన్సీని రాజకీయ పార్టీకి లేదా ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ఎవరేని వ్యక్తికి లేదా రెండింటికి బట్వాడాకు యోచించినాడని లేదా చేయదలచాడని తనకు తెలిసిన లేదా తాను విశ్వసించుటకు సబబైన కారణమున్న యెడల అట్టి ఇతర వ్యక్తికి;

- బట్వాడా చేయరాదు.

(3) 9వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తుల తరగతి తరఫున విదేశీ వనరు నుండి ఏదేని భారతీయ లేదా విదేశీయ కరెన్సీని స్వీకరించే ఏ వ్యక్తియు-

(ఎ) దానిని స్వీకరించిన వ్యక్తి కొరకు కాక ఎవరేని వ్యక్తికి; లేదా

(బి) అట్టి కరెన్సీని స్వీకరించిన వ్యక్తి కొరకు కాక ఇతర వ్యక్తికి బట్వాడా చేయుటకు యోచించినాడని లేదా చేయదలచినాడని తనకు తెలిసిన లేదా తాను విశ్వసించుటకు సబబైన కారణము ఉన్న యెడల అట్టి ఎవరేని ఇతర వ్యక్తికి-

- అట్టి కరెన్సీని బట్వాడా చేయరాదు.

3వ పరిచ్ఛేదము వర్తించని వ్యక్తులు.

4. 3వ పరిచ్ఛేదములోనున్న దేదియూ దానిలో నిర్దిష్టపరచబడిన ఎవరేని వ్యక్తి ద్వారా 10వ పరిచ్ఛేదపు నిబంధనలకు అధ్యధీనమై అతనిచే ఏదేని విదేశీ అంశదాయము అంగీకరించబడినపుడు అట్టి ఏదేని విదేశీ అంశదాయమును అంగీకరించుటకు ఈ క్రింది సందర్భములలో వర్తించదు,-

(ఎ) ఏదేని విదేశీ వనరు నుండి లేదా అట్టి విదేశీ వనరు ద్వారా భారతదేశములో జరిపే సాధారణ వ్యాపార లావాదేవీలలో చేసే చెల్లింపుల ద్వారా ఆతనికి లేదా అతని క్రింద పనిచేసే ఎవరేని వ్యక్తుల వర్గమునకు రావలసి ఉన్న జీతము, వేతనము లేదా ఇతర ప్రతిమూల్యమునకు; లేదా

(బి) భారతదేశము వెలుపల జరిపిన అంతర్జాతీయ వర్తకము లేదా వాణిజ్య వ్యవహారములలో లేదా సాధారణ వ్యాపార లావాదేవీలలో జరిపే చెల్లింపులకు; లేదా

(సి) విదేశీ వనరు యొక్క ఏజెంటుగా అట్టి విదేశీ వనరుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వముతో జరిపిన లావాదేవీలకు; లేదా

(డి) ఏదేని భారతీయ ప్రతినిధి వర్గములోని సభ్యునిగా అతనికి అందజేయబడిన బహుమతి లేదా కానుక ద్వారా అయితే అట్టి బహుమతి లేదా కానుకల అంగీకారము లేదా నిలుపుదల గురించి కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన నియమములననుసరించి ఇవ్వబడిన అట్టి బహుమతి లేదా కానుక అంగీకరించబడవలసి ఉండును; లేదా

(ఈ) అతని బంధువు నుండి; లేదా

(ఎఫ్) సాధారణ వ్యాపార లావాదేవీలలో భాగముగా ఏదేని అధికారిక ఛానల్, తపాలా కార్యాలయము లేదా విదేశీ మారక నిర్వహణ చట్టము, 1999 క్రింద విదేశీ మారకంలోని ఎవరేని ప్రాధీకృత వ్యక్తి ద్వారా పంపబడిన సొమ్ముని స్వీకరించుట ద్వారా; లేదా

1999లో 42వ ది.

(జి) ఏదేని స్కాలరుషిప్, స్టైఫండు లేదా అటువంటి స్వభావము కలిగిన ఏదేని చెల్లింపుకు:

అయితే, 3వ పరిచ్ఛేదము క్రింద నిర్దిష్టపరచబడిన ఎవరేని వ్యక్తి ద్వారా స్వీకరించ బడిన ఏదేని విదేశీ అంశదాయము, ఈ పరిచ్ఛేదము క్రింద నిర్దిష్టపరచబడిన ప్రయోజనముల కొరకు కాకుండా ఇతరమైన వాటి కొరకు అయినపుడు, అట్టి అంశదాయములను 3వ పరిచ్ఛేదపు నిబంధనలను ఉల్లంఘించుచూ అంగీకరించిన వాటిగా భావించబడవలెను.

రాజకీయ స్వభావము గల వ్యవస్థాపనను అధిసూచించుటకు ప్రక్రియ.

5.(1) కేంద్ర ప్రభుత్వము వ్యవస్థాపన యొక్క కార్యకలాపములు లేదా వ్యవస్థాపన ద్వారా ప్రచారము చేయబడిన ఆలోచన దృక్పథము లేదా వ్యవస్థాపన యొక్క కార్యక్రమాలు లేదా ఏదేని రాజకీయ పార్టీ కార్యకలాపములతో కూడిన వ్యవస్థాపనల అసోసియేషనుకు సంబంధించి 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎఫ్)లో నిర్దేశించ బడిన రాజకీయ పార్టీ కానట్టి వ్యవస్థాపనను అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన ఉత్తర్వు ద్వారా రాజకీయ స్వభావము గల వ్యవస్థాపనగా నిర్దిష్టపరచవచ్చును:

అయితే, కేంద్ర ప్రభుత్వము, తనచే చేయబడిన నియమముల ద్వారా ఒక వ్యవస్థాపనను రాజకీయ స్వభావము గల వ్యవస్థాపనగా నిర్దిష్టపరచుటకు గల ఆధారము లేదా ఆధారములను నిర్దిష్టపరచుటకు మార్గదర్శక సూత్రములను రూపొందించవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఉత్తర్వు చేయుటకు ముందు, సదరు ఉప-పరిచ్ఛేదము క్రింద ఒక వ్యవస్థాపనను రాజకీయ స్వభావము గల దానిగా నిర్దిష్టపరచుటకు ప్రతిపాదించబడిన ఆధారము లేదా ఆధారములను వ్రాతమూలకముగా దానికి తెలియజేస్తూ నోటీసునీయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నోటీసు తామీలు చేయబడిన వ్యవస్థాపన, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద వ్యవస్థాపనగా అట్టి వ్యవస్థాపనను నిర్దిష్టపరచనందుకు గల కారణములను తెలియజేస్తూ, నోటీసు తేదీ నుండి ముప్పది దినముల కాలావధిలోపల, కేంద్ర ప్రభుత్వమునకు నివేదించుకొనవచ్చును:

అయితే, ముప్పది దినముల కాలావధిలోపల నివేదన చేయుట నుండి వ్యవస్థాపన నివారించబడదగినదని తగిన కారణమున్నదని తాను సంతృప్తి చెందిన యెడల, కేంద్ర ప్రభుత్వము సదరు ముప్పది దినముల కాలావధి ముగిసిన మీదట కూడా నివేదనను స్వీకరించవచ్చును.

(4) కేంద్ర ప్రభుత్వము తాను ఉచితమని భావించిన యెడల, ఉప-పరిచ్ఛేదము (3)లో నిర్దేశించబడిన నివేదనను అట్టి నివేదనపై ఒక నివేదిక కొరకుగాను ఎవరేని ప్రాధికారికి పంపవచ్చును.

(5) కేంద్ర ప్రభుత్వము, నివేదనను మరియు ఉప-పరిచ్ఛేదము (4)లో నిర్దేశించ బడిన ప్రాధికారి యొక్క నివేదికను పర్యాలోచించిన మీదట, రాజకీయ పార్టీ కానట్టి అయితే రాజకీయ స్వభావముగల వ్యవస్థాపనగా నిర్దిష్టపరచవచ్చును మరియు తదనుసారంగా ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఉత్తర్వు చేయవచ్చును.

(6) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రతి ఉత్తర్వు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నోటీసు జారీచేయబడిన తేదీ నుండి నూట ఇరువది దినముల కాలావధి లోపల, చేయబడవలెను:

అయితే, సదరు నూట ఇరువది దినముల కాలావధిలోపల ఎట్టి ఉత్తర్వు చేయబడని యెడల, కేంద్రప్రభుత్వము, అందుకుగల కారణములను రికార్డు చేసిన మీదట, సదరు నూట ఇరువది దినముల కాలావధి ముగిసిన తరువాత అరువది దినముల కాలావధి లోపల ఉప-పరిచ్ఛేదము (1) క్రింది ఉత్తర్వు చేయవచ్చును.

**విదేశీ ఆతిథ్యమును అంగీకరించుటపై నిర్భంధన.**

6. శాసనమండలి ఏ సభ్యుడుగాని లేదా రాజకీయపార్టీ కార్యవర్గ సభ్యుడు లేదా న్యాయాధీశుడు లేదా ప్రభుత్వ ఉద్యోగి లేదా ఏదేని కార్పొరేషను లేక ప్రభుత్వము యాజమాన్యము వహించు లేదా నియంత్రణ కలిగి ఉండు ఏదేని ఇతర నికాయము యొక్క ఉద్యోగిగాని, భారతదేశము వెలుపలి ఏదేని దేశమును లేదా రాజ్యక్షేత్రమును సందర్శించునపుడు, కేంద్రప్రభుత్వ పూర్వానుమోదముతో తప్ప ఏదేని విదేశీ ఆతిథ్యమును అంగీకరించరాదు:

అయితే, భారతదేశము వెలుపల సందర్శన సమయములో హఠాత్తుగా అనారోగ్యము వలన అత్యవసర వైద్య సహాయము కావలసి వచ్చినపుడు అట్టి పూర్వానుమోదమును పొందనవసరము లేదు. కాని, అట్టి విదేశీ ఆతిథ్యమును స్వీకరించవలసి వచ్చినపుడు అట్టి వ్యక్తి, దానిని స్వీకరించిన తేదీ నుండి ఒక నెల రోజుల లోపల, అది ఏ వనరు నుండి పొందడం జరిగిందో, దానిని ఏ విధంగా స్వీకరించడం జరిగిందో దాని సమాచారమును కేంద్ర ప్రభుత్వమునకు తెలియజేయవలెను.

**విదేశీ అంశదాయమును ఇతర వ్యక్తికి అంతరణ చేయుటపై నిషేధము.**

7.(ఎ) ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడి ధ్రువపత్రము మంజూరు చేయబడిన లేదా పూర్వానుమతి పొందిన; మరియు

(బి) ఏదేని విదేశీ అంశదాయమును స్వీకరించిన,

ఏ వ్యక్తియు ఈ చట్టము క్రింద ఎవరేని ఇతర వ్యక్తి కూడా రిజిస్టరు చేయబడి మరియు అతనికి ధ్రువపత్రము మంజూరు చేయబడిన లేదా పూర్వానుమతి పొందిననే తప్ప అట్టి ఇతర వ్యక్తికి అట్టి అంశదాయమును అంతరణ చేయరాదు:

అయితే, అట్టి ఇతర వ్యక్తి కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో అట్టి విదేశీ అంశదాయములోని ఒక భాగమును కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన నియమములను అనుసరించి ఈ చట్టము క్రింద ధ్రువపత్రము మంజూరు చేయబడని లేదా అనుమతి పొందని ఎవరేని ఇతర వ్యక్తికి అంతరణ చేయవచ్చును.

**పరిపాలన నిమిత్తము విదేశీ అంశదాయము ఉపయోగించుటపై నిర్భంధన.**

8. ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడి మరియు ధ్రువపత్రము మంజూరు చేయబడిన లేదా పూర్వానుమతి ఇవ్వబడిన మరియు ఏదేని విదేశీ అంశదాయమును స్వీకరించు ప్రతివ్యక్తి,-

(ఎ) అంశదాయమును ఏ ప్రయోజనముల నిమిత్తము స్వీకరించుట జరిగినదో అందు నిమిత్తమే అట్టి అంశదాయమును ఉపయోగించవలెను:

అయితే, ఏదేని విదేశీ అంశదాయము లేదా దాని మూలముగా ప్రాప్తించే ఏదేని ఆదాయమును ఊహాజనిత వ్యాపారము కొరకు ఉపయోగించరాదు:

అంతేకాక, ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఊహాజనిత వ్యాపారముగా అన్వయించబడ వలసిన వ్యాపారము దాని యొక్క కార్యకలాపములను కేంద్ర ప్రభుత్వము నియమముల ద్వారా నిర్దిష్టపరచవలెను;

(బి) పరిపాలన వ్యయములను భరించుటకు ఆర్థిక సంవత్సరములో స్వీకరించి నట్టి అంశదాయములో యాభై శాతమునకు మించకుండా, సాధ్యమైనంత వరకు అట్టి మొత్తమును భరించరాదు:

అయితే, కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో, అట్టి అంశదాయములో యాభై శాతమునకు మించి పరిపాలన వ్యయములను భరించవచ్చును.

(2) పరిపాలన వ్యయములలో చేర్చవలసిన అంశములు మరియు ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన పరిపాలన వ్యయములను గణన చేయు రీతిని కేంద్ర ప్రభుత్వము విహితపరచవచ్చును.

కొన్ని సందర్భములలో విదేశీ అంశదాయములు మొదలైన వాటిని స్వీకరించుటను నిషేధించుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

9. కేంద్ర ప్రభుత్వము-

(ఎ) 3వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడని ఏదేని విదేశీ అంశదాయమును స్వీకరించుట నుండి ఎవరేని వ్యక్తిని లేదా వ్యవస్థాపనను నిషేధించ వచ్చును;

(బి) 6వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడని ఎవరేని వ్యక్తిని లేదా వ్యక్తుల యొక్క తరగతిని, ఏదేని విదేశీ ఆతిథ్యమును అంగికరించుటకు ముందు కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమతి పొందవలసినదని కోరవచ్చును.

(సి) 11వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడని ఎవరేని వ్యక్తిని లేదా వ్యక్తుల తరగతిని అట్టి వ్యక్తి లేదా సందర్భానుసారముగా అట్టి వ్యక్తుల తరగతిచే స్వీకరించబడిన ఏదేని విదేశీ అంశదాయపు మొత్తము విషయమై కాలావధి, అట్టి అంశదాయము ఏ వనరు నుండి మరియు ఏ రీతిలో స్వీకరించబడినదో మరియు అట్టి అంశదాయము ఏ ప్రయోజనము నిమిత్తము మరియు ఏ రీతిలో ఉపయోగించబడినదో ఆ సమాచారమును సమర్పించవలసినదని కోరవచ్చును;

(డి) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు భంగము వాటిల్లకుండా, ఆ ఉప-పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన ఎవరేని వ్యక్తిని లేదా వ్యక్తుల తరగతిని, ఏదేని విదేశీ అంశదాయమును అంగీకరించు నిమిత్తము ముందుగా కేంద్ర ప్రభుత్వ పూర్వానుమతిని పొందవలసినదని కోరవచ్చును;

(ఇ) 6వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడని ఎవరేని వ్యక్తిని లేదా వ్యక్తుల తరగతిని ఏదేని విదేశీ ఆతిథ్యమును స్వీకరించు విషయమై విహితపరచబడునట్టి కాలావధి లోపల మరియు అట్టి రీతిలో అట్టి ఆతిథ్యము ఏ వనరు నుండి మరియు ఏ రీతిలో స్వీకరించినది సదరు సమాచారమును సమర్పించవలసినదని కోరవచ్చును:

అయితే, అట్టి వ్యక్తి లేదా సందర్భానుసారము వ్యక్తుల తరగతిచే విదేశీ అంశదాయమును అంగీకరించుట వలన లేదా అట్టి వ్యక్తిచే విదేశీ ఆతిథ్యమును అంగీకరించుట వలన-

(i) భారతదేశ సార్వభౌమత్వము మరియు అఖండతకు; లేదా

(ii) ప్రజాహితమునకు; లేదా

(iii) ఏదేని శాసనమండలి ఎన్నిక స్వేచ్ఛగాను లేదా నిష్పక్షపాతముగాను జరుగుటకు; లేదా

(iv) ఏదేని విదేశీ రాజ్యముతో స్నేహ సంబంధములు; లేదా

(v) మతపరమైన, జాతి, సామాజిక, భాషాపరమైన లేదా ప్రాంతీయ వర్గములు, కులములు లేదా సమాజముల మధ్య సామరస్యములకు,

భంగము వాటిల్లగలదని కేంద్ర ప్రభుత్వము సంతృప్తి చెందిననే తప్ప అట్టి నిషేధము లేదా ఆవశ్యకతను చేయనవసరము లేదు.

చట్టమును ఉల్లంఘింపబడి స్వీకరించిన కరెన్సీ యొక్క చెల్లింపుపై నిషేధమును విధించుటకు అధికారము.

10. ఈ చట్టపు ఏవేని నిబంధనలను ఉల్లంఘించుచూ అట్టి వ్యక్తి అంగీకరించిన భారతీయ లేదా విదేశీదైనప్పటికిని ఏదేని వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతిని ఎవరేని వ్యక్తి తన స్వాధీనము లేదా నియంత్రణలో కలిగి ఉన్నట్లు, కేంద్ర ప్రభుత్వము తాము ఉచితమని భావించునట్టి విచారణను జరిపిన మీదట, సంతృప్తి చెందినపుడు, కేంద్ర ప్రభుత్వము యొక్క వ్రాతపూర్వకమైన ఉత్తర్వుల ననుసరించి తప్ప, అట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి విషయములో చెల్లింపు, బట్వాడా, అంతరణ లేదా ఏ రీతిలోనైనను ఇతర విధముగా వ్యవహరించుట నుండి అట్టి వ్యక్తిని అది వ్రాతపూర్వకమైన ఉత్తర్వు ద్వారా నిషేధించవచ్చును. అట్లు నిషేధించబడిన వ్యక్తికి విహితపరచబడిన రీతిలో అట్టి ఉత్తర్వు యొక్క ప్రతినొకదానిని అందజేయవలెను. అందుమీదట, అనుచిత కార్యకలాపముల (నివారణ) చట్టము, 1967 యొక్క 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదములు (2), (3), (4) మరియు (5)ల యొక్క నిబంధనలు సాధ్యమైనంత వరకు అట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతికి వర్తించుకొనవలెను మరియు సదరు ఉప-పరిచ్ఛేదములలోని పైకములు, ప్రతిభూతులు లేదా పరపతులకు గల నిర్దేశములను అట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతికి గల నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

1967లోని 37వది.

## అధ్యాయము - III

## రిజిస్ట్రీకరణ

కేంద్ర ప్రభుత్వముతో కొందరి వ్యక్తుల రిజిస్ట్రీకరణ.

11.(1) ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించబడినవే తప్ప, నిశ్చితమైన సాంస్కృతిక, ఆర్థిక, విద్యావిషయక, మతపరమైన లేదా సాంఘికపరమైన కార్యక్రమములను కలిగి ఉన్న ఏ వ్యక్తియు, కేంద్ర ప్రభుత్వము నుండి రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును పొందిననే తప్ప, విదేశీ అంశదాయమును స్వీకరించరాదు:

1976లోని 49వది.

అయితే, విదేశీ అంశదాయముల (క్రమబద్ధీకరణ) చట్టము, 1976 యొక్క 6వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముతో రిజిస్టరు చేయబడిన లేదా ఆ పరిచ్ఛేదము క్రింద పూర్వానుమతి మంజూరు చేయబడిన ఏదేని అసోసియేషను, ఈ చట్టము ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము అది ఉండినట్లుగా ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడినట్లు లేదా సందర్భానుసారము పూర్వానుమతి మంజూరు చేయబడినట్లుగా భావించబడవలెను. మరియు అట్టి రిజిస్ట్రీకరణ, ఈ పరిచ్ఛేదము అమలులోనికి వచ్చిన తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధిపాటు శాసనమాన్యతను కలిగి ఉండవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ప్రతి వ్యక్తి, ఆ ఉప-పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముతో ఆతను రిజిస్టరు చేయబడకుండిన యెడల, కేంద్రప్రభుత్వము యొక్క పూర్వ అనుమతి పొందిన మీదట మాత్రమే ఏదేని విదేశీ అంశదాయమును అంగీకరించవచ్చును మరియు అట్టి పూర్వ అనుమతి నిర్దిష్టమైన వనరు నుండి నిర్దిష్టమైన ప్రయోజనము కొరకు మాత్రమే శాసనమాన్యత కలిగి ఉండును:

1976లో 49వది

అయితే, ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)లలో నిర్దేశించబడిన వ్యక్తి, ఈ చట్టపు లేదా విదేశీ అంశదాయముల (క్రమబద్ధీకరణ) చట్టము, 1976 యొక్క ఏవేని నిబంధనలను దోషాయుతమైన అతిక్రమణ చేసినట్లు కనుగొనబడిన యెడల, విదేశీ అంశదాయములో ఉపయోగించబడని లేదా స్వీకరించబడని మొత్తమును కేంద్రప్రభుత్వ పూర్వానుమోదము లేకుండా ఉపగించరాదు లేదా సందర్భానుసారము స్వీకరించరాదు.

(3) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా,-

(i) విదేశీ అంశదాయమును అంగీకరించుటకు ముందు దాని పూర్వానుమతి పొందవలసిన వ్యక్తి లేదా వ్యక్తుల తరగతి; లేదా

(ii) కేంద్రప్రభుత్వము యొక్క పూర్వానుమతితో విదేశీ అంశదాయమును అంగీకరించవలసిన మరియు ఉపయోగించవలసిన ప్రాంతము లేదా ప్రాంతములు; లేదా

(iii) కేంద్రప్రభుత్వ పూర్వానుమతితో విదేశీ అంశదాయమును ఉపయోగించవలసిన ప్రయోజనము లేదా ప్రయోజనములు; లేదా

(iv) కేంద్రప్రభుత్వము యొక్క పూర్వానుమతితో విదేశీ అంశదాయమును అంగీకరించ వలసి ఉండునట్టి వనరు లేదా వనరులు,

నిర్దిష్టపరచవలెను.

రిజిస్ట్రీకరణ ధ్రువ పత్రమును మంజూరు చేయుట.

12.(1) ధ్రువపత్రము మంజూరు లేదా పూర్వానుమతి కొరకు 11వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన వ్యక్తి విహితపరచబడునట్టి రీతిలోను, అట్టి ప్రరూపములోను మరియు అట్టి రుసుముతోను కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు స్వీకరించిన మీదట, అది విహిత పరచబడిన ప్రరూపములో లేనట్లయిన లేదా అందులో నిర్దిష్టపరచబడిన ఏవేని వివరములు అది కలిగి ఉండని యెడల కేంద్ర ప్రభుత్వము ఉత్తర్వు ద్వారా ఆ దరఖాస్తును తిరస్కరించ వచ్చును.

(3) ధ్రువపత్రము మంజూరు కొరకు లేదా పూర్వానుమతి కొరకైన దరఖాస్తు స్వీకరించిన మీదట, కేంద్ర ప్రభుత్వము తాను ఉచితమని భావించునట్టి పరిశీలన జరిపిన మీదట, ఉప-పరిచ్ఛేదము (4)లో నిర్దిష్టపరచబడిన షరతులు సంతృప్తికరముగా ఉన్నవని భావించిన యెడల, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సాధారణముగా దరఖాస్తు అందిన తేదీ నుండి తొంబది దినముల కాలావధి లోపల విహితపరచబడునట్టి షరతులు మరియు నిబంధనలకు అధ్యధీనమై అది అట్టి వ్యక్తిని రిజిస్టరు చేసి, అతనికి ధ్రువ పత్రమును మంజూరు చేయవచ్చును లేదా సందర్భానుసారము పూర్వానుమతిని ఇవ్వవచ్చును:

అయితే, కేంద్ర ప్రభుత్వము సదరు తొంబది దినముల లోపల ధ్రువపత్రమును మంజూరు చేయని యెడల లేదా పూర్వానుమతిని ఒసగని యెడల, దరఖాస్తుదారునికి అందుకు గల కారణములను తెలియజేయవలెను:

అంతేకాక ఇంకనూ, ఒక వ్యక్తి యొక్క ధ్రువపత్రము తాత్కాలికముగా నిలిపి ఉంచబడి దరఖాస్తు చేయు తేదీ నాటికి అట్టి ధ్రువపత్రము తాత్కాలికముగా నిలుపుదల కొనసాగుచుండిన యెడల, ధ్రువపత్రము మంజూరు కొరకు లేదా పూర్వానుమతి ఒసగబడుటకు అతడు అర్హుడుకాడు.

(4) ఉప-పరిచ్ఛేదము (3) నిమిత్తము ఈ క్రింది షరతులు వర్తించును, అవేవనగా:-

(ఎ) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్ట్రీకరణ కొరకు లేదా పూర్వానుమతి మంజూరు కొరకు దరఖాస్తు చేయు వ్యక్తి,-

(i) కల్పితము లేదా బినామీ కాకుండుట;

(ii) ఒక మత విశ్వాసము నుండి మరొక దానిలోనికి ప్రత్యక్షంగాగాని లేదా పరోక్షంగాగాని, పురికొల్పుట ద్వారా లేదా బలవంతముగా మార్చుటకు ఉద్దేశించిన కార్యకలాపాలతో లోనైనందుకు అభియోగము లేదా దోషస్థాపన చేయబడకుండుట;

(iii) ఏదేని నిర్దిష్టమైన జిల్లాలో లేదా దేశములోని ఏదేని ఇతర భాగములో సామాజిక ఆందోళన లేదా సామరస్యరహితమైన పరిస్థితులను సృష్టిస్తున్నారని అభియోగము లేదా దోషస్థాపన చేయబడకుండుట;

(iv) నిధుల మళ్లింపు లేదా దుర్వినియోగ చర్యల కొరకు దోషిగా కనుగొన బడకుండుట;

(v) అంత్యలక్ష్యములను సాధించుకొనేందుకు, రాజద్రోహ ప్రచారములో నిమగ్నము కాకుండుట లేదా నిమగ్నమగుటకు సంభావ్యము కాకుండుట లేదా హింసాత్మక పద్ధతులను బహిరంగముగా ఆదరించకుండుట;

(vi) విదేశీ అంశదాయమును వైయక్తిక లాభముల కొరకు దానిని అనుచిత ప్రయోజనముల కొరకు మళ్లించగల లేదా ఉపయోగించగల సంభావ్యము లేకుండుట;

(vii) ఈ చట్టపు ఏదేని నిబంధనలను ఉల్లంఘించబడకుండుట;

(viii) విదేశీ అంశదాయమును అంగీకరించుట నుండి నిషేధించబడకుండుట.

(బి) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేయు వ్యక్తి, విదేశీ అంశదాయమును ఏ సంఘము యొక్క ప్రయోజనము కొరకు వినియోగించుటకు ప్రతిపాదించబడినదో ఆ సంఘము యొక్క ప్రయోజనము నిమిత్తము ఎంచుకోబడిన క్షేత్రములో యుక్తమైన కార్యకలాపాన్ని చేపట్టుటకు;

(సి) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద పూర్వానుమతి కొరకు దరఖాస్తు చేయు వ్యక్తి, విదేశీ అంశదాయమును ఏ సంఘము యొక్క ప్రయోజనము కొరకు ఉపయోగించుటకు ప్రతిపాదించబడినదో ఆ సంఘము యొక్క ప్రయోజనము నిమిత్తము యుక్తమైన ప్రణాళికను తయారుచేయుటకు;

(డి) దరఖాస్తు చేసినది వైయక్తిక వ్యక్తి అయినపుడు, ప్రస్తుతము అమలు నందున్న ఏదేని శాసనము క్రింద దోషస్థాపన జరుగకుండుట లేదా అతనిపై ఏదేని అపరాధమునకు ఏదేని అభియోగము పెండింగులో లేకుండుట;

(ఇ) దరఖాస్తు చేసిన వ్యక్తి, వైయుక్తిక వ్యక్తి కాక ఇతరమైనదైన యెడల, దాని యొక్క ఎవరేని డైరెక్టర్లు లేదా కార్యనిర్వాహకులు ప్రస్తుతము అమలునందున్న ఏదేని శాసనము క్రింద దోషస్థాపన చేయబడకుండుట లేదా ఆతనిపై ఏదేని అపరాధమునకు ఏదేని అభియోగము పెండింగులో లేకుండుట;

(ఎఫ్) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నిర్దేశించబడిన వ్యక్తి విదేశీ అంశదాయమును అంగీకరించుట వలన ఈ క్రింది వాటికి భంగము కలిగించబోదు-

(i) భారతదేశ సార్వభౌమత్వము మరియు అఖండతకు; లేదా

(ii) రాజ్యభద్రత, కీలకమైన, శాస్త్రీయమైన లేదా ఆర్థికపరమైన హితమునకు; లేదా

(iii) ప్రజాహితమునకు; లేదా

(iv) ఏదేని శాసనమండలి ఎన్నిక స్వేచ్ఛగాను లేదా నిష్పక్షపాతముగాను జరుగుటకు; లేదా

(v) ఏదేని విదేశముతో స్నేహ సంబంధమునకు; లేదా

(vi) మతపరమైన, జాతిపరమైన, సామాజికపరమైన, భాషాపరమైన, ప్రాంతీయ వర్గములు, కులములు లేదా సమాజముల వర్గముల మధ్య సామరస్యములకు.

(జి) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన విదేశీ అంశదాయమును అంగీకరించుట,-

(i) అపరాధమును ప్రేరేపించుటకు దారితీయరాదు;

(ii) ఎవరేని వ్యక్తి జీవితమునకు లేదా భౌతిక భద్రతకు అపాయము కలిగించరాదు.

(5) కేంద్ర ప్రభుత్వము ధ్రువపత్రమును మంజూరు చేయుటకు నిరాకరించిన యెడల లేదా పూర్వానుమతి ఒసగని యెడల అందుకు గల కారణములను తన ఉత్తర్వులో రికార్డు చేసి దాని యొక్క ప్రతినొక దానిని దరఖాస్తుదారునకు అందజేయవలెను:

అయితే, సమాచార హక్కు చట్టము, 2005 క్రింద ఏదేని సమాచారమును లేదా దస్తావేజులను లేదా రికార్డులను లేదా పత్రములను ఇవ్వవలసిన బాధ్యతలేని సందర్భములో ఈ పరిచ్ఛేదము క్రింద దరఖాస్తుదారుకు ధ్రువపత్రము మంజూరు చేయుటకు నిరాకరించినపుడు లేదా పూర్వానుమతి ఒసగనపుడు అందుకుగల కారణములను కేంద్ర ప్రభుత్వము తెలియజేయవలసిన పని ఉండదు.

2005లో 22వది

(6) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద మంజూరు చేయబడిన ధ్రువపత్రము ఐదు సంవత్సరముల కాలావధి పాటు శాసనమాన్యతను కలిగిఉండును మరియు ఒసగబడిన పూర్వానుమతి నిర్దిష్ట ప్రయోజనము కొరకు లేదా సందర్భానుసారము ప్రతిపాదించుటకు స్వీకరించదగు విదేశీ అంశదాయము నిర్దిష్టమైన మొత్తము మేరకు శాసనమాన్యత కలిగి ఉండును.

ధ్రువపత్రమును తాత్కాలికముగా నిలిపి ఉంచుట.

13.(1) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన ఏవేని కారణములపై ధ్రువపత్రమును రద్దుచేసే విషయమునకైన ప్రశ్న యొక్క పర్యాలోచన పెండింగులో ఉన్నట్లు కేంద్రప్రభుత్వము సంతృప్తి చెందిన యెడల, వ్రాతపూర్వకముగా రికార్డు చేయదగు కారణములపై, ఆ విధముగా చేయుట అవసరమని భావించిన యెడల వ్రాతపూర్వకమైన ఉత్తర్వు ద్వారా అందు నిర్దిష్టపరచబడునట్టి నూట ఎనభై దినములకు మించని కాలావధి పాటు ధ్రువపత్రమును తాత్కాలికముగా నిలిపి ఉంచవచ్చును.

(2) ధ్రువపత్రము తాత్కాలికముగా నిలిపి ఉంచబడిన ప్రతి వ్యక్తి-

(ఎ) ధ్రువపత్రము తాత్కాలికముగా నిలిపి ఉంచబడిన కాలావధిలో ఎట్టి విదేశీ అంశదాయమును స్వీకరించరాదు:

అయితే, అట్టి వ్యక్తి దరఖాస్తు చేసిన మీదట, కేంద్ర ప్రభుత్వము తాను సబబని భావించినట్లయితే, అది నిర్దిష్టపరచునట్టి షరతులు మరియు నిబంధనలపై అట్టి వ్యక్తిని ఏదేని విదేశీ అంశదాయమును స్వీకరించుటకు అనుమతించవచ్చును;

(బి) తన స్వాధీనములో ఉన్న విదేశీ అంశదాయమును కేంద్రప్రభుత్వ పూర్వానుమోదముతో విహితపరచు రీతిలో ఉపయోగించవచ్చును.

ధ్రువపత్రమును రద్దుపరచుట.

14.(1) ఈ క్రింది సందర్భములలో, కేంద్ర ప్రభుత్వము తాను ఉచితమని భావించునట్టి విచారణ జరిపి, సంతృప్తి చెందిన మీదట ఉత్తర్వు ద్వారా ధ్రువపత్రమును రద్దుపరచవచ్చును-

(ఎ) రిజిస్ట్రీకరణ మంజూరు కొరకు లేదా దాని నవీకరణ కొరకైన దరఖాస్తులో లేదా దానికి సంబంధించిన ధ్రువపత్రమును కలిగి ఉన్న వ్యక్తి ఇచ్చిన వివరణ సరియైనది కానపుడు లేదా తప్పుడుది అయినపుడు; లేదా

(బి) ధ్రువపత్రమును కలిగి ఉన్న వ్యక్తి దాని యొక్క లేదా దాని నవీకరణ కొరకైన ఏవేని షరతులు మరియు నిబంధనలను ఉల్లంఘించిన యెడల; లేదా

(సి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో ప్రజాహితము దృష్ట్యా, ధ్రువపత్రమును రద్దు చేయుట అవసరమని భావించినపుడు; లేదా

(డి) ధ్రువపత్రమును కలిగి ఉన్న వ్యక్తి, ఈ చట్టపు ఏవేని నిబంధనలను లేదా నియమములను లేదా అందుచేయబడిన ఉత్తర్వును ఉల్లంఘించిన యెడల; లేదా

(ఇ) ధ్రువపత్రమును కలిగి ఉన్న వ్యక్తి, సంఘము యొక్క ప్రయోజనము కొరకు తాను ఎంచుకోబడిన క్షేత్రములోని ఏదేని సబబైన కార్యకలాపములో వరుసగావచ్చు రెండు సంవత్సరాలపాటు నిమగ్నుడు కాని యెడల లేదా క్రియారహితుడుగా ఉన్న యెడల.

(2) సంబంధిత వ్యక్తికి ఆకర్ణించుకొనుటకు సబబైన అవకాశమును ఇచ్చిననే తప్ప, ఈ పరిచ్ఛేదము క్రింద ధ్రువపత్రమును రద్దు చేయు ఎట్టి ఉత్తర్వును చేయరాదు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ధ్రువపత్రము రద్దు చేయబడిన ఎవరేని వ్యక్తి, అట్టి ధ్రువపత్రము రద్దుచేయబడిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి పాటు రిజిస్ట్రీకరణ కొరకు లేదా పూర్వానుమతి మంజూరుకు అర్హుడుకాడు.

ధ్రువపత్రము రద్దు చేయబడిన వ్యక్తి యొక్క విదేశీ అంశదాయము యొక్క నిర్వహణ.

15.(1) 14వ పరిచ్ఛేదము క్రింద ధ్రువపత్రము రద్దుచేయబడిన ప్రతివ్యక్తి స్వాధీనములో ఉన్న విదేశీ అంశదాయము మరియు విదేశీ అంశదాయము ద్వారా సమకూరిన ఆస్తులు, విహితపరచబడునట్టి ప్రాధికార సంస్థలో నిహితము కావలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ప్రాధికార సంస్థ, తాను అవసరమని భావించిన యెడల మరియు ప్రజాహితము దృష్ట్యా, ఆ ఉప-పరిచ్ఛేదములో నిర్దేశించబడిన వ్యక్తి యొక్క కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి కాలావధిపాటు మరియు అట్టి రీతిలో నిర్వహించవలెను. అట్టి కార్యకలాపమును నిర్వహించుటకు తగినన్ని నిధులు లభ్యంగాలేనపుడు అట్టి ప్రాధికార సంస్థ విదేశీ అంశదాయమును ఉపయోగించవలెను లేదా దాని మూలముగా సమకూరిన ఆస్తులను వినియోజనము చేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ప్రాధికార సంస్థ, విదేశీ అంశదాయమును మరియు ఆ ఉప-పరిచ్ఛేదము క్రింద దానికి నిహితము చేయబడిన ఆస్తులను సదరు ఉప-పరిచ్ఛేదములో నిర్దేశించబడిన వ్యక్తికి, అట్టి వ్యక్తి ఈ చట్టము క్రింద దరిమిలా రిజిస్టరు చేయబడిన యెడల, వాపసు చేయవలెను.

ధ్రువపత్రమును నవీకరించుట.

16.(1) 12వ పరిచ్ఛేదము క్రింద ధ్రువపత్రము మంజూరు చేయబడిన ప్రతివ్యక్తి, ధ్రువపత్రపు కాలావధి ముగియుటకు ముందు, ఆరునెలల లోపల అట్టి ధ్రువపత్రమును నవీకరించుకొనవలెను.

(2) ధ్రువపత్రము నవీకరణ కొరకైన దరఖాస్తును, అట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను మరియు విహితపరచబడునట్టి రుసుముతోను కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించుకొనవలెను.

(3) ధ్రువపత్రపు నవీకరణ కొరకైన దరఖాస్తును, అది అందిన తేదీ నుండి సాధారణంగా తొంబది దినముల లోపల, కేంద్ర ప్రభుత్వము, తాను ఉచితమని భావించునట్టి షరతులు మరియు నిబంధనలకు లోబడి ఐదు సంవత్సరముల కాలావధికి ధ్రువపత్రపు నవీకరణను మంజూరు చేయవలెను:

అయితే కేంద్ర ప్రభుత్వము సదరు తొంబది దినముల కాలావధి లోపల ధ్రువపత్రమును నవీకరించని యెడల, అందుకు గల కారణములను దరఖాస్తుదారుకు తెలియజేయవలెను:

అంతేకాక, కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టపు ఏవేని నిబంధనలను లేదా అందుచేయబడిన నియమములను ఆ వ్యక్తి అతిక్రమించిన యెడల ధ్రువపత్రమును నవీకరించుటకు నిరాకరించవచ్చును.

## అధ్యాయము - IV

## ఆస్తులు మొదలైన వాటి లెక్కలు, తెలియజేయుట, తనిఖీ మరియు వినియోజనము

అనుమతించిన బ్యాంకు ద్వారా విదేశీ అంశదాయము.

17.(1) 12వ పరిచ్ఛేదము క్రింద ధ్రువపత్రము మంజూరుచేయబడిన లేదా పూర్వానుమతి ఇవ్వబడిన ప్రతి వ్యక్తి, ధ్రువపత్రము మంజూరు కొరకు తన దరఖాస్తులో తాను నిర్దిష్టపరచునట్టి బ్యాంకు యొక్క బ్రాంచీలలో ఒక దాని ద్వారా మాత్రమే ఒకే ఖాతాలో విదేశీ అంశదాయమును స్వీకరించవలెను:

అయితే, అట్టి వ్యక్తి, తాను స్వీకరించిన విదేశీ అంశదాయమును ఉపయోగించుట కొరకు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఖాతాలను ఒకటి లేదా అంతకంటే ఎక్కువ బ్యాంకులలో ఖాతాలను ప్రారంభించవచ్చును:

అంతేకాక, అట్టి ఖాతా లేదా ఖాతాలలో విదేశీ అంశదాయము కానట్టి ఇతర నిధులను స్వీకరించరాదు లేక డిపాజిటు చేయరాదు.

(2) విదేశీ మారకంలోని ప్రతి బ్యాంకు లేదా ప్రాధికృతుడైన వ్యక్తి, నిర్దిష్టపరచబడునట్టి ప్రాధికార సంస్థకు ఈ క్రింది వాటిని విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను నివేదించవలెను-

(ఎ) విహితపరచబడిన విధంగా పంపబడిన విదేశీ పైకపు మొత్తము;

(బి) పంపబడిన విదేశీ పైకమును స్వీకరించిన వనరు మరియు రీతి; మరియు

(సి) ఇతర వివరములు.

వర్తమానము.

18.(1) ఈ చట్టము క్రింద ధ్రువపత్రము మంజూరు చేయబడిన లేదా పూర్వానుమోదము ఒసగబడిన ప్రతి వ్యక్తి, తాను స్వీకరించిన ప్రతి విదేశీ అంశదాయ మొత్తము, దానిని ఏ వనరు నుండి ఏ రీతిలో స్వీకరించినదీ మరియు ఏ ప్రయోజనముల కొరకు స్వీకరించినదీ, దానిని ఏ రీతిలో ఉపయోగించినదీ విహితపరచబడునట్టి సమయము లోపల మరియు అట్టి రీతిలో కేంద్ర ప్రభుత్వమునకు మరియు కేంద్ర ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి ఇతర ప్రాధికార సంస్థకు సమాచారమును అందజేయవలెను.

(2) విదేశీ అంశదాయమును స్వీకరించు ప్రతి వ్యక్తి, బ్యాంకు అధికారి లేదా విదేశీ మారకపు కార్యాలయములోని ప్రాధికృతుడైన వ్యక్తి తగురీతిగా ధ్రువీకరించిన విదేశీ అంశదాయపు వివరములు కలిగిన వివరణను ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సూచనతో పాటు కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలెను.

లెక్కల నిర్వహణ.

19. ఈ చట్టము క్రింద ధ్రువపత్రము మంజూరు చేయబడిన లేదా పూర్వానుమోదము ఒసగబడిన ప్రతి వ్యక్తి, విహితపరచబడునట్టి ప్రరూపము మరియు అట్టి రీతిలో ఈ క్రింది వాటిని నిర్వహించవలెను,అవేవనగా-

(ఎ) తాను స్వీకరించిన ఏదేని విదేశీ అంశదాయపు ఖాతా; మరియు

(బి) తాను అట్టి అంశదాయము ఏ రీతిలో ఉపయోగించినదీ తెలియజేయు రికార్డు.

లెక్కల ఆడిటు.

20. ధ్రువపత్రము మంజూరు చేయబడిన లేదా పూర్వానుమతి ఒసగబడిన ఎవరేని వ్యక్తి, ఈ చట్టము క్రింద ఏదేని వర్తమానమును అందుకొరకు నిర్దిష్టపరచబడిన సమయము లోపల సమర్పించుటలో విఫలుడైన యెడల లేదా ఆ విధముగా సమర్పించ బడిన వర్తమానము శాసనముననుసరించి లేనపుడు లేదా అట్టి వర్తమానమును పరిశీలించిన మీదట ఈ చట్టపు ఏదేని నిబంధనను ఉల్లంఘించునదని లేదా ఉల్లంఘించబడుచున్నదని కేంద్ర ప్రభుత్వము విశ్వసించుటకు సబబైన ఏదేని కారణమున్న యెడల, కేంద్ర ప్రభుత్వము క్రింద గ్రూపు-ఏ పదవిని కలిగి ఉన్నట్టి గెజిటెడు అధికారికి లేదా ఏదేని ఇతర అధికారి లేదా ప్రాధికారి లేదా వ్యవస్థాపనకి, తాను ఉచితమని భావించునట్టి వ్యక్తి ఉంచిన లేదా నిర్వహించిన ఏదేని లెక్కల పుస్తకములను ఆడిటు చేయుటకు సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా ప్రాధికారమీయవచ్చును మరియు అందు నిమిత్తము పైన చెప్పబడిన లెక్కల పుస్తకములను ఆడిటు చేయుటకు సూర్యోదయము తరువాతను మరియు సూర్యాస్తమ యమునకు ముందును ఏదేని సబబైన వేళలలో ఏదేని ఆవరణలో లేదా ఆవరణపైన ప్రవేశించుటకు అట్టి ప్రతి అధికారికి హక్కు ఉండును:

అయితే, అట్టి ఆడిటు మూలముగా సేకరించిన ఏదేని సమాచారము గోపనీయముగా ఉంచవలెను మరియు ఈ చట్టపు ప్రయోజనములకు తప్ప వాటిని వెల్లడించరాదు.

ఎన్నిక కొరకు అభ్యర్థి ద్వారా వర్తమానము.

21. ఎన్నిక కొరకు ప్రతి అభ్యర్థి, ఆ విధముగా తగు రీతిగా నామనిర్దేశము చేయబడిన తేదీకి అవ్యవహిత పూర్వము నూటఎనభై దినముల లోపల ఎప్పుడైనను, ఏదేని విదేశీ అంశదాయమును స్వీకరించినపుడు, తాను స్వీకరించిన విదేశీ అంశదాయపు మొత్తమునకు సంబంధించిన వనరు మరియు స్వీకరించిన రీతి, ఎందు నిమిత్తము స్వీకరించినదీ, దానిని ఏ ప్రయోజనము నిమిత్తము లేదా ఏ రీతిగా ఉపయోగించినదీ అట్టి విషయములను తెలియజేయు సమాచారమును విహితపరచబడునట్టి సమయము లోపల మరియు అట్టి రీతిలో కేంద్రప్రభుత్వమునకు లేదా విహిత ప్రాధికారికి లేదా రెండింటికిని అందజేయవలెను.

విదేశీ అంశదాయము మూలముగా సమకూరిన ఆస్తులను వినియోజనము చేయుట.

22. ఈ చట్టము క్రింద విదేశీ అంశదాయమును స్వీకరించుటకు అనుమతించబడిన ఎవరేని వ్యక్తి, తన ఉనికిని కోల్పోయినపుడు లేదా క్రియారహితుడిగా ఉన్న యెడల, అట్టి వ్యక్తి రిజిస్టరు చేయబడిన లేదా నిగమిత మొనర్చబడిన సమయములో అమలునందున్న శాసనపు ఏవేని నిబంధనలననుసరించి అట్టి వ్యక్తి యొక్క ఆస్తులన్నింటినీ వినియోజనము చేయవలెను. అట్టి శాసనము ఏదియు లేనపుడు, ఈ చట్టము క్రింద స్వీకరించిన విదేశీ అంశదాయము ద్వారా సమకూరిన ఆస్తుల స్వభావమును బట్టి, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి విధముగా అట్టి ప్రాధికారిచే విహితపరచబడు నట్టి రీతిలో అట్టి వ్యక్తి యొక్క అన్ని ఆస్తులను వినియోజనము చేయవలెను.

## అధ్యాయము - V

## తనిఖీ, సోదా మరియు అభిగ్రహణము.

లెక్కలు లేదా రికార్డుల యొక్క తనిఖీ.

23. కేంద్ర ప్రభుత్వము, వ్రాతపూర్వకముగా రికార్డు చేయదగు ఏదేని కారణముపై,-

(ఎ) ఏదేని రాజకీయ పార్టీ; లేదా

(బి) ఎవరేని వ్యక్తి; లేదా

(సి) ఏదేని వ్యవస్థాపన; లేదా

(డి) ఏదేని అసోసియేషను

ఈ చట్టపు ఏదేని నిబంధనను ఉల్లంఘించినదని లేదా ఉల్లంఘించుచున్నదని కేంద్ర ప్రభుత్వమునకు సంశయమున్న యెడల, సదరు కేంద్ర ప్రభుత్వము క్రింద గ్రూపు-ఏ కు చెందిన పదవిని కలిగి ఉన్నట్టి గెజిటెడు అధికారి లేదా అట్టి ఇతర అధికారి లేదా ప్రాధికారికి లేదా వ్యవస్థాపనకు తాను సముచితమని భావించునట్టి (ఇందు ఇటు మీదట తనిఖీ అధికారి అని పిలువబడు), రాజకీయ పార్టీ, వ్యక్తి, వ్యవస్థాపన లేదా సందర్భానుసారము అసోసియేషను నిర్వహించిన ఏదేని లెక్కను లేదా రికార్డును తనిఖీచేయుటకు సాధారణ లేదా ప్రత్యేక ఉత్తర్వు ద్వారా ప్రాధికారమీయవచ్చును. అందుమీదట అట్టి తనిఖీ అధికారి సదరు లెక్క లేదా రికార్డును తనిఖీచేయు నిమిత్తము సూర్యాస్తమయమునకు పూర్వము మరియు సూర్యోదయము తరువాత ఏదేని యుక్తమైన వేళలందు ఏదేని ఆవరణలో లేదా ఆవరణలపై ప్రవేశించుటకు హక్కుగలిగి ఉండును.

లెక్కలు లేదా రికార్డుల అభిగ్రహణ.

24. 23వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన లెక్క లేదా రికార్డును తనిఖీ చేసిన తరువాత, తనిఖీ అధికారి, ఈ చట్టపు ఏదేని నిబంధనను లేదా విదేశీ మారకమునకు సంబంధించిన ఏదేని ఇతర శాసనమును ఉల్లంఘించడం జరిగినదని లేదా ఉల్లంఘించ బడుచున్నదని, విశ్వసించుటకు ఏదైన యుక్తమైన కారణమున్నదని భావించిన యెడల, అట్టి లెక్క లేదా రికార్డును అభిగ్రహణ చేసి, దానిని అట్టి ఉల్లంఘన కొరకు చేయబడిన ఏదేని ప్రొసీడింగును విచారణ చేయుచున్న న్యాయస్థానము, ప్రాధికారము లేదా ట్రిబ్యునలు సమక్షమున సమర్పించవలెను:

అయితే, ప్రాధికృత అధికారి, అట్టి లెక్క లేదా రికార్డు ద్వారా వెల్లడైన ఉల్లంఘనకు గాను జరిగినట్టి అభిగ్రహణ తేదీ నుండి ఆరు మాసముల లోపల ఎట్టి ప్రొసీడింగు తేబడని యెడల, అట్టి లెక్క లేదా రికార్డును అవి అభిగ్రహణ చేయబడిన వ్యక్తికి వాపసు చేయవలెను.

చట్టమును ఉల్లంఘించినట్లు స్వీకరించిన వస్తువు, కరెన్సీ లేదా ప్రతిభూతి యొక్క అభిగ్రహణ.

25. సాధారణ లేదా ప్రత్యేక ఉత్తర్వు ద్వారా కేంద్రప్రభుత్వముచే ఈ విషయములో ప్రాధికృతుడైన ఎవరేని గెజిటెడు అధికారి, 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (హెచ్) యొక్క ఉప ఖండము (i)లో నిర్దిష్టపరచ బడిన విలువకు మించి ఏదేని వస్తువును భారతీయ లేదా విదేశీ కరెన్సీ లేదా ప్రతిభూతిని ఎవరేని వ్యక్తి తన స్వాధీనములో లేదా నియంత్రణలో కలిగి ఉండి, దానికి సంబంధించి ఈ చట్టపు ఏదేని నిబంధన ఉల్లంఘించబడినదని లేదా ఉల్లంఘించబడుచున్నదని విశ్వసించుటకు ఏదేని కారణమున్న యెడల, అట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతిని అభిగ్రహణ చేయవచ్చును.

అభిగ్రహణ చేయబడిన వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతిని వ్యయనము చేయుట.

26.(1) కేంద్రప్రభుత్వము, వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి విలువ విషయములో అది దొంగతనమునకు గురికాగల అవకాశమున్న యెడల లేదా అందుకు సుసంగతమైన ఏదేని పర్యాలోచన వలన దాని అభిగ్రహణ జరిగిన వెనువెంటనే ఇందు ఇటు మీదట, నిర్దిష్ట పరచబడు ప్రక్రియను పాటించిన తరువాత ఆయా సమయములందు కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్ధారించునట్టి అధికారి ద్వారా మరియు అట్టి రీతిలో ఆ వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతిని వ్యయనము చేయవలెను.

(2) అనవసరమైన జాప్యము లేకుండా అభిగ్రహణ చేయబడినట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతిని నిర్దిష్టపరచబడునట్టి అధికారికి అందజేయవలెను.

(3) ఏదేని వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి అభిగ్రహణ చేయబడి, అట్టి అధికారికి పంపబడినపుడు, ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన అధికారి అట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి తాలూకు ఒక జాబితాను తయారుచేసి, వాటియొక్క వర్ణన, విలువ లేదా ఇతర గుర్తించే వివరములు ఆ ఉప-పరిచ్ఛేదములో నిర్దేశించిన అధికారి ఆ వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతిని గుర్తించేందుకు సుసంగతముగా పర్యాలోచించి మరియు ఆ విధముగా తయారు చేయబడిన జాబితా సరిగా ఉన్నదీ లేనిదీ ధ్రువీకరించేందుకు దానిని ఎవరేని మేజిస్ట్రేటుకు దరఖాస్తు చేయవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద దరఖాస్తు చేయబడినపుడు సాధ్యమైనంత వెంటనే మేజిస్ట్రేటు ఆ దరఖాస్తును అనుమతించవలెను.

1872లో 1వది
1974లో 2వది

(5) భారత సాక్ష్య చట్టము, 1872 లేదా క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద అపరాధమును విచారణ జరుపునపుడు ప్రతి న్యాయ స్థానము, మేజిస్ట్రేటు ధ్రువీకరించిన సదరు జాబితాను అట్టి అపరాధము విషయములో ప్రాథమిక సాక్ష్యముగా పరిగణించవలెను.

(6) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద పనిచేయు ప్రతి అధికారి, సెషన్సు న్యాయ స్థానమునకు లేదా 29వ పరిచ్ఛేదము క్రింద అధిహరణ వాటి విషయములో న్యాయ నిర్ణయము చేయుటకు అధికారితా పరిధి కలిగిఉన్న అసిస్టెంటు సెషన్సు జడ్జికి, చేయబడిన అభిగ్రహణ గురించి వెంటనే నివేదించవలెను.

1974లోని 2వ చట్టమును అనుసరించి చేయబడు అభిగ్రహణ.

27. ఈ చట్టము క్రింద చేయబడిన అన్ని అభిగ్రహణలకు ఈ చట్టము యొక్క నిబంధనలకు అసంగతముగా లేనంత వరకు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క నిబంధనలు వర్తించవలెను.

## అధ్యాయము - VI
## న్యాయ నిర్ణయము

చట్టమును ఉల్లంఘిస్తూ పొందిన వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతిని అధిహరణ చేసుకొనుట.

28. 25వ పరిచ్ఛేదము క్రింద అభిగ్రహణ చేయబడిన ఏదేని వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి, ఈ చట్టమును ఉల్లంఘిస్తూ స్వీకరించుచున్నట్లు లేదా పొందుచున్నట్లు 29వ పరిచ్ఛేదము క్రింద న్యాయనిర్ణయము చేయబడిన యెడల అట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి అధిహరణ చేసుకొనబడదగి ఉండును.

అధిహరణ చేసుకొనుటపై న్యాయనిర్ణయము.

29.(1) 28వపరిచ్ఛేదములో నిర్దేశించబడిన దేనిని అధిహరణ చేసుకొనుటకైనను-

(ఎ) అభిగ్రహణ చేసుకొనబడుట ఏ న్యాయస్థానపు అధికారితా పరిధిలోని స్థానిక హద్దుల లోపల జరిగినదో అట్టి సెషన్సు న్యాయస్థానము ద్వారా పరిమితి లేకుండా; మరియు

(బి) ఈ విషయములో కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి విధముగా అసిస్టెంటు సెషన్సు జడ్జి హోదాకు తక్కువకాని అధికారి ద్వారా విహితపరచబడునట్టి హద్దులకు లోబడి-

న్యాయ నిర్ణయము చేయబడవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద న్యాయ నిర్ణయము సెషన్సు న్యాయస్థానము లేదా సందర్భానుసారము అసిస్టెంటు సెషన్సు జడ్జి న్యాయస్థానము ద్వారా సమాప్తము చేయబడిన యెడల, సెషన్సు జడ్జి లేదా అసిస్టెంటు సెషన్సు జడ్జి, అభిగ్రహణ చేయబడిన వస్తువు లేదా కరెన్సీ లేదా సందర్భానుసారము ప్రతిభూతిని లేదా ఈ చట్టము క్రింద ఏదేని అపరాధము చేయుటకు ఉపయోగించబడిన దానిని తన స్వాధీనమునందుంచుకొనుటకు హక్కు కలిగిన ఎవరేని వ్యక్తికి అధిహరణ ద్వారా లేదా బట్వాడా చేయుట ద్వారా లేదా ఇతర విధముగా, వ్యయమును చేయుటకు, తాను ఉచితమని భావించునట్టి ఉత్తర్వును చేయవచ్చును.

అధిహరణ రేపుకొను ప్రక్రియ.

30. ఏదేని వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతిని ఎవరి నుండి అభిగ్రహణ చేయబడినదో సదరు వ్యక్తికి అధిహరణకు విరుద్ధముగా విన్నపము చేసుకొనుటకు సబబైన అవకాశము ఇచ్చిననే తప్ప, అధిహరణ యొక్క న్యాయనిర్ణయము చేసుకొనుటకు ఎట్టి ఉత్తర్వును చేయరాదు.

## అధ్యాయము - VII
## అప్పీలు మరియు పునరీక్షణ.

అప్పీలు.

31.(1) 29వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఏదేని ఉత్తర్వు వలన వ్యధితుడైన ఏ వ్యక్తి అయినను,-

(ఎ) సెషన్సు న్యాయస్థానము ద్వారా ఉత్తర్వు చేయబడినపుడు, అట్టి న్యాయ స్థానము అధీనస్థముగా ఉన్న ఉన్నత న్యాయ స్థానమునకు; లేదా

(బి) 29వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద నిర్దిష్టపరచబడిన ఎవరేని అధికారి ద్వారా ఉత్తర్వు చేయబడినపుడు, సదరు అధిహరణ న్యాయ నిర్ణయపు ఉత్తర్వు చేయబడిన న్యాయస్థానపు అధికారిత పరిధిలోపల గల సెషన్సు న్యాయస్థానమునకు,

అట్టి వ్యక్తికి ఉత్తర్వు అందజేయబడిన తేదీ నుండి ఒక నెల దినముల లోపల అప్పీలు చేసుకొనవచ్చును:

అయితే, సదరు ఒక నెల దినముల కాలావధి లోపల అపీలుదారు అపీలును దాఖలు చేయుట నుండి తగిన కారణము వలన నివారించబడినట్లు అప్పిలేటు న్యాయస్థానము తృప్తిచెందిన యెడల, తదుపరి మరొక నెల కాలావధి లోపల, అయితే అటు తరువాత కాకుండా, అపీలు చేసుకొనుటకు ఆతనిని అనుమతించవచ్చును.

(2) 5వ పరిచ్ఛేదమును పురస్కరించుకొని చేయబడిన ఉత్తర్వు లేదా ఈ చట్టము క్రింద అనుమతినొసంగుటకు నిరాకరిస్తూ కేంద్ర ప్రభుత్వము చేసిన ఉత్తర్వు ద్వారా లేదా 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద లేదా ఉప-పరిచ్ఛేదము (4) క్రింద లేదా సందర్భానుసారముగా 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కేంద్ర ప్రభుత్వము ద్వారా చేయబడిన ఉత్తర్వు ద్వారా, 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛే దము (1) యొక్క ఖండము (ఎఫ్)లో నిర్దేశించబడిన ఏదేని వ్యవస్థాపన లేదా 6వ పరిచ్ఛేదము లేదా 9వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన ఎవరేని వ్యక్తి లేదా అసోసియేషను వ్యధితులైన యెడల, అట్టి ఉత్తర్వు తేదీ నుండి అరువది దినముల లోపల అట్టి ఉత్తర్వుపై అపీలుదారు సాధారణముగా నివసించు చున్నాడో లేదా వర్తకము సాగించుచున్నాడో లేదా లాభము పొందుటకై స్వయముగా పనిచేయు చున్నాడో లేదా అపీలుదారు వ్యవస్థాపన లేదా అసోసియేషను అయిన సందర్భములో అటువంటి దాని ప్రధాన కార్యాలయము ఉన్న స్థలము యొక్క అధికారితా పరిధిలోని స్థానిక హద్దుల లోపల ఉన్న ఉన్నత న్యాయ స్థానమునకు అపీలు చేసుకొనవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద దాఖలు చేయబడిన ప్రతి అపీలును అసలు డిక్రీ నుండి చేయబడిన అపీలుగానే భావించబడవలెను మరియు సాధ్యమైనంత వరకు, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క మొదటి అనుసూచిలోని 41వ ఉత్తర్వు యొక్క నిబంధనలను అసలు డిక్రీ నుండి వచ్చిన అప్పీలుకు వలెనే దానికీ వర్తింపజేయవలెను.

1908లోని 5వది.

కేంద్ర ప్రభుత్వము ద్వారా పునరీక్షణ ఉత్తర్వులు.

32.(1) కేంద్ర ప్రభుత్వము తనంతతానుగా గాని లేదా ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడిన వ్యక్తిచే పునరీక్షణ కొరకు దరఖాస్తు చేయబడిన మీదట గాని, తాను జారీ చేసినట్టి ఏదేని ఉత్తర్వు కలిగిఉన్న ఈ చట్టము క్రింది ఏదేని ప్రొసీడింగు యొక్క రికార్డును తెప్పించుకొని మరియు పరీక్షించి, అట్టి విచారణను జరిపి లేదా జరిపించి, అందుమీదట ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై, తాను ఉచితమని భావించునట్టి ఉత్తర్వును దానిపై జారీచేయవచ్చును.

(2) కేంద్రప్రభుత్వము, ఒక సంవత్సరము కంటే ముందుగా, తాను చేసిన ఏదేని ఉత్తర్వును ఈ పరిచ్ఛేదము క్రింద తనంతతానుగా పునరీక్షణ చేయరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన వ్యక్తి ద్వారా ఈ పరిచ్ఛేదము క్రింద పునరీక్షణ కొరకు చేయబడిన దరఖాస్తు విషయములో సదరు వ్యక్తికి ప్రశ్నగతమైన ఉత్తర్వును ఆయనకు తెలియజేయబడిన తేదీ నుండి లేదా దాని గురించి అతనికి ఇతర విధముగా తెలిసిన తేదీ నుండి, ఈ రెండింటిలో ఏదిముందు అయితే ఆ తేదీ నుండి ఒక సంవత్సరము లోపల దరఖాస్తు చేయబడవలెను:

అయితే, అట్టి వ్యక్తి సదరు కాలావధి లోపల దరఖాస్తు చేయుట నుండి నివారించ బడినట్లు తగిన కారణమున్నదని కేంద్ర ప్రభుత్వము సంతృప్తి చెందిన యెడల, ఆ కాలావధి ముగిసిన తరువాత చేయబడిన దరఖాస్తును కూడా అనుమతించవచ్చును.

(4) అపీలు చేయదగు ఉత్తర్వుపై, అట్టి అపీలు చేయదగు కాలావధి ముగియ కున్ననూ అపీలు చేయబడని లేదా ఈ చట్టము క్రింద అట్టి వ్యక్తి అపీలు హక్కును వదులు కోకుండా అపీలు దాఖలు చేసినపుడు కేంద్రప్రభుత్వము అట్టి ఏ ఉత్తర్వును పునరీక్షించరాదు.

(5) ఈ పరిచ్ఛేదము క్రింద పునరీక్షణ కొరకై, అట్టి వ్యక్తి చేయు ప్రతి దరఖాస్తు, విహితపరచబడునట్టి రుసుముతో జతపరచబడి ఉండవలెను.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, కేంద్రప్రభుత్వము, తాను చేసిన ఉత్తర్వులో జోక్యము చేసుకొనుటకు నిరాకరించిన యెడల, అట్టి వ్యక్తికి భంగకరమైన ఉత్తర్వుగా దానిని భావించరాదు.

## అధ్యాయము - VIII
## అపరాధములు మరియు శాస్తులు.

తప్పుడు వివరణ తయారు చేయుట, ప్రఖ్యానము చేయుట లేదా తప్పుడు లెక్కలు ఇచ్చుట.

33. ఈ చట్టమునకు లోబడి ఎవరేని వ్యక్తి తెలిసియుండియు,-

(ఎ) 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (సి) లేదా 18వ పరిచ్ఛేదము క్రింద తప్పుడు సమాచారము ఇచ్చిన; లేదా

(బి) మోసపూరితముగా, తప్పుడు నివేదన లేదా వాస్తవ విషయములు దాచి ఉంచి పూర్వానుమతి లేదా రిజిస్ట్రీకరణ కోరినట్లుగా,

న్యాయస్థానము ద్వారా దోషస్థాపన జరిగిన యెడల అతడు ఆరుమాసముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను లేదా జరిమానాతోను లేదా రెండింటితోను శిక్షించబడదగి ఉండవలెను.

10వ పరిచ్ఛేదమును ఉల్లంఘించవస్తు వస్తువు, కరెన్సీ లేదా ప్రతిభూతిని పొందినందుకు శాస్తి.

34. 10వ పరిచ్ఛేదము క్రింద తామీలు చేయబడిన ఏదేని నిషేధపు ఉత్తర్వును పొందిన ఏ వ్యక్తియైనను, అట్టి నిషేధపు ఉత్తర్వును ఉల్లంఘిస్తూ, ఏదేని భారతీయ లేదా విదేశీయ వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి ఏదైనప్పటికిని ఏ విధముగానైనను చెల్లించిన, బట్వాడా చేసిన, అంతరణ చేసిన లేదా ఇతర విధముగా వ్యవహరించిన యెడల, మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతో లేదా జరిమానాతో లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను; మరియు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, అట్టి ఉల్లంఘనను విచారణ చేయు న్యాయస్థానముచే దోషస్థాపన చేయబడిన మీదట, ఆ వస్తువు యొక్క మార్కెటు విలువకు సమానమైన లేదా కరెన్సీ మొత్తముతో లేదా ప్రతిభూతితో, ఆయన నిషేధపు ఉత్తర్వు విషయములో ఉల్లంఘించిన మేరకు లేదా న్యాయ స్థానము తాను ఉచితమని భావించునట్టి భాగము మేరకు అతనిపై అదనపు జరిమానా కూడా విధించబడవలెను.

1974లోని 2వది.

చట్టపు ఏదేని నిబంధనను ఉల్లంఘించినందుకు శిక్ష.

35. ఈ చట్టపు ఏదేని నిబంధనను లేదా దానిక్రింద చేయబడిన ఏదేని నియమమును లేదా ఉత్తర్వును ఉల్లంఘిస్తూ, విదేశీ వనరు నుండి ఏదేని విదేశీ అంశదాయము లేదా ఏదేని కరెన్సీ లేదా ప్రతిభూతిని అంగీకరించు లేదా ఎవరేని వ్యక్తికి, రాజకీయపార్టీ లేదా వ్యవస్థాపనకు అంగీకరించుటలో సహకరించు వారెవరైనను ఐదు సంవత్సరములకు విస్తరించగల కాలావధికి కారావాసముతో లేదా జరిమానాతో లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను.

**అధిహరణకుగాను వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి లభ్యంగాలేనపుడు అదనపు జరిమానాను విధించుటకు అధికారము.**

**1974లోని 2వది.**

36. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము క్రింద అధిహరణ చేసుకొనదగినది అయిన భారతీయ లేదా విదేశీయ వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతికి సంబంధించి ఒక వ్యక్తి చేసిన లేదా చేయకుండిన పనికి అధిహరణకు అట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి లాభముగా లేనప్పుడు దోషస్థాపితుడైన యెడల, ఆయనను విచారించు న్యాయస్థానము అధిహరణకు అట్టి వస్తువు లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి లభ్యంగా లేనపుడు, అట్టి వ్యక్తిపై, అట్టి వస్తువు యొక్క విలువకు ఐదు రెట్లుకు మించని మొత్తము లేదా కరెన్సీ లేదా ప్రతిభూతి లేదా ఒక వేయిరూపాయలు వీటిలో ఏది ఎక్కువైతే ఆ మేరకు, జరిమానా విధించవలెను మరియు ఈ చట్టము క్రింద అట్టి వ్యక్తిపై విధించదగు ఏదేని ఇతర జరిమానాకు ఇది అదనముగా ఉండవలెను.

**ప్రత్యేకముగా ఎటువంటి శిక్ష విధించబడని అపరాధములకు శాస్తి.**

37. ఈ చట్టము క్రింద ప్రత్యేకముగా ఎటువంటి శాస్తి విధించబడనటువంటి, ఏదేని నిబంధనను పాటించుటలో విఫలుడైన వారెవరైననూ, ఒక సంవత్సరము వరకు విస్తరించదగు కాలావధికి కారావాసముతో లేదా జరిమానాతో లేదా రెండింటితోను శిక్షించబడదగి ఉండవలెను.

**విదేశీ అంశదాయమును అంగీకరించుటపై నిషేధము.**

38. ఈ చట్టములో ఏమియున్నప్పటికినీ, విదేశీ అంశదాయమును అంగీకరించుట లేదా వాటిని ఉపయోగించుటకు సంబంధించి 35వ పరిచ్ఛేదము లేదా 37వ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధమునకు దోషస్థాపన జరిగిన మీదట, అట్టి అపరాధమునకు మరొకసారి దోషస్థాపన జరిగినపుడు, దరిమిలా జరిగిన దోషస్థాపన తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలవధిపాటు ఎటువంటి విదేశీ అంశదాయమును అంగీకరించరాదు.

**కంపెనీలచే అపరాధములు.**

39.(1) ఈ చట్టము క్రింద లేదా అందుచేయబడిన ఏదేని నియమము లేదా ఉత్తర్వు క్రింద అపరాధమును ఒక కంపెనీ చేసినపుడు, ఆ అపరాధము జరిగినపుడు, ఆ కంపెనీ యొక్క వ్యాపార నిర్వహణకు ఇన్-ఛార్జిగా ఉన్న లేదా అందుకు బాధ్యత వహించిన ప్రతి వ్యక్తియును మరియు అదేవిధంగా కంపెనీయు ఆ దోషాయుతమైన అపరాధము చేసినట్లు భావించవలెను మరియు తదనుసారముగా చర్యలకు మరియు శిక్షకు పాత్రుడుఅగును:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి, తనకు తెలియకుండా ఆ అపరాధము జరిగినదని మరియు అట్టి అపరాధ నివారణకై తగిన జాగ్రత్త అంతయు తాను తీసుకొనినట్లు రుజువు చేసినచో, ఈ ఉప-పరిచ్ఛేదములో ఉన్నదేదియు అతనిని ఈ చట్టము క్రింద ఏ శిక్షకును పాత్రుని చేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని ఈ చట్టము లేదా అందు చేయబడిన ఏదేని నియమము లేదా ఉత్తర్వు క్రింద అపరాధము ఒక కంపెనీ చేసి ఉండి, ఆ అపరాధమును ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర

అధికారి యొక్క సమ్మతితో లేదా మౌనానుకూలతతో జరిగినదని రుజువైన యెడల లేదా వారి ఏదేని నిర్లక్ష్యం వలన ఆ అపరాధము జరిగినదని ఆరోపించదగిన యెడల, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారియు ఆ దోషాయుతమైన అపరాధమును చేసినట్లు భావించవలెను మరియు తదనుసారముగా చర్యలకు మరియు శిక్షకు పాత్రుడగును.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము అని అర్థము మరియు ఈ పదపరిధి యందు ఫర్మ్, సంఘము, కార్మిక సంఘము లేక వైయక్తిక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఒక ఫర్మ్‌కు, సంఘము, కార్మిక సంఘము లేదా వ్యక్తులతో కూడిన ఇతర అసోసియేషనుకు సంబంధించి "డైరెక్టరు" అనగా ఫర్మ్‌లోని భాగస్వామి లేదా అట్టి సంఘము, కార్మిక సంఘము లేదా వైయక్తిక వ్యక్తుల యొక్క ఇతర అసోసియేషను యొక్క పాలకవర్గము సభ్యుడు అని అర్థము.

చట్టము క్రింది అపరాధములు అభియోగముపై ప్రతిబంధకము.

40. కేంద్ర ప్రభుత్వము యొక్క లేదా ఈ విషయములో కేంద్ర ప్రభుత్వముచే ప్రాధికృతుడైన ఎవరేని అధికారి పూర్వ మంజూరు ఉన్ననే తప్ప, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును ఏ న్యాయస్థానము సంజ్ఞేయము చేయరాదు.

కొన్ని అపరాధములు రాజీ. 1974లోని 2వది.

41.(1) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద శిక్షించదగు ఏదేని అపరాధమును (వైయక్తిక వ్యక్తి లేదా అసోసియేషను లేదా దాని యొక్క ఎవరేని అధికారి లేదా ఉద్యోగి ద్వారా చేయబడినదైనప్పటికిని) కారావాసముతో మాత్రమే శిక్షించబడదగు అపరాధము కానట్టి దాని విషయములో, ఏదేని అభియోగమును ప్రారంభించుటకు ముందు, కేంద్రప్రభుత్వము ఈ విషయములో అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి మొత్తములకు అధికారులు లేదా ప్రాధికారుల ద్వారా రాజీ చేయించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఉన్నదేదియు ఈ పరిచ్ఛేదము క్రింద రాజీ చేయబడినట్టి అపరాధమును పోలిన అపరాధమును ఆ తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి లోపల వైయక్తిక వ్యక్తి లేదా అసోసియేషను లేదా దాని యొక్క అధికారి లేదా ఉద్యోగి చేసిన యెడల, వారికి వర్తించదు.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, లోగడ అపరాధము రాజీ చేయబడిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత ఏదేని రెండవ లేదా తదుపరి అపరాధము జరిగిన యెడల దానిని మొదటి అపరాధముగా భావించవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ప్రతి అధికారి లేదా ప్రాధికారి, కేంద్ర ప్రభుత్వము యొక్క ఆదేశము, నియంత్రణ మరియు పర్యవేక్షణకు అధ్యధీనమై అపరాధము రాజీచేయుటకు అధికారములను వినియోగించవలెను.

(4) అపరాధము రాజీ కొరకైన ప్రతి దరఖాస్తు, ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన అధికారి లేదా ప్రాధికారికి విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను అట్టి రుసుముతోపాటు సమర్పించబడవలెను.

(5) ఏదేని అభియోగమును ప్రారంభించుటకు పూర్వము ఏ అపరాధము రాజీ చేయబడినదో ఆ విధముగా రాజీ చేయబడిన ఆ అపరాధమునకు సంబంధించిన అపరాధిపై దాని విషయములో ఎట్టి అభియోగమును చేయరాదు.

(6) ఈ చట్టపు ఏదేని నిబంధనను పాటించుటలో జరిగిన వ్యతిక్రమణకు, అపరాధమును రాజీ చేసుకొనుటకైన ప్రతిపాదనకు సంబంధించి వ్యవహరించునపుడు, ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ప్రతి అధికారి లేదా ప్రాధికార సంస్థ, ఏదేని రిటర్ను, లెక్క లేదా ఇతర దస్తావేజును కేంద్ర ప్రభుత్వమునకు లేదా ఏదేని విహితపరచబడిన ప్రాధికార సంస్థకు, వైయక్తిక వ్యక్తి లేదా అసోసియేషను లేదా దానియొక్క అధికారి లేదా ఇతర ఉద్యోగి అనుమతి పొందవలసి ఉన్నపుడు లేదా ఫైలు దాఖలు చేయుటకు లేదా రిజిస్టరు చేయుటకు లేదా బట్వాడా చేయుటకు లేదా పంపుటకు ఉత్తర్వులో నిర్దిష్టపరచబడునట్టి సమయము లోపల అట్టి రిటర్ను లేదా లెక్క లేదా ఇతర దస్తావేజును ఫైలు దాఖలు చేయుటకు లేదా రిజిస్టరు చేయుటకు అతను లేదా అది అట్లుచేయుట ఉచితమని భావించినచో ఎవరేని వైయక్తిక వ్యక్తిని లేదా అసోసియేషనును లేదా దాని యొక్క అధికారిని లేదా ఇతర ఉద్యోగిని ఉత్తర్వు ద్వారా ఆదేశించవచ్చును.

## అధ్యాయము - IX

## వివిధములు.

సమాచారము లేదా దస్తావేజును తెప్పించుకొనుటకు అధికారము.

42. ఈ విషయములో కేంద్ర ప్రభుత్వముచే ప్రాధికారమీయబడి 23వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన ఎవరేని తనిఖీ అధికారి, ఈ చట్టపు ఏదేని నిబంధనను ఉల్లంఘించుటకు సంబంధించి, ఏదేని రాజకీయపార్టీ, వ్యక్తి, వ్యవస్థాపన లేదా అసోసియేషను నిర్వహించిన ఏదేని లెక్క లేదా రికార్డును ఏదేని తనిఖీ చేయు సమయములో,-

(ఎ) ఈ చట్టపు ఏవేని నిబంధనలు లేదా అందుచేయబడిన నియమము లేదా ఉత్తర్వు ఉల్లంఘన జరిగిన విషయమును సంతృప్తిచెందు నిమిత్తము ఎవరేని వ్యక్తి నుండి ఏదేని సమాచారమును తెప్పించుకొనవచ్చును;

(బి) అట్టి తనిఖీ విషయములో తత్సంబంధమైన ఏదేని దస్తావేజు లేదా ఉపయోగకరమైన వస్తువును దాఖలు చేయబడవలసినదని లేదా బట్వాడా చేయవలసినదని, ఎవరేని వ్యక్తిని కోరవచ్చును;

(సి) తనిఖీకి సంబంధించిన వాస్తవ విషయములు మరియు పరిస్థితుల పట్ల పరిచితమైన ఎవరేని వ్యక్తిని పరీక్షించవచ్చును.

చట్టము క్రింద కేసులలో దర్యాప్తు.

1974లోని 2వది.

43. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఏదేని అపరాధము ఈ విషయములో, కేంద్ర ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి ప్రాధికారి ద్వారా కూడా దర్యాప్తు చేయబడవలసి వచ్చినపుడు, అట్టి నిర్దిష్టపరచబడిన ప్రాధికారి, సంజ్ఞేయ అపరాధమును దర్యాప్తు చేయు సమయములో పోలీసు స్టేషను ఇన్-ఛార్జి అధికారికి ఉండే అన్ని అధికారములను కలిగి ఉండవలెను.

విహితపరచబడిన ప్రాధికారి కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలసిన రిటర్నులు.

44. విహితపరచబడిన ప్రాధికారి, రిటర్నులు మరియు వివరణలను విహితపరచబడునట్టి సమయము లోపల మరియు అట్టి ప్రరూపములో మరియు రీతిలో కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించ వలెను.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

45. ఈ చట్టపు నిబంధనలు లేదా దాని క్రింద చేయబడిన ఏదేని నియమము లేదా ఉత్తర్వును పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనివల్లనైనను కలిగిన లేదా కలుగగల ఏదేని నష్టము లేదా చెరుపు విషయములో కేంద్ర ప్రభుత్వముపై లేదా 44వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన ప్రాధికార సంస్థ లేదా దాని యొక్క ఎవరేని అధికారులపై ఎట్టి దావా లేదా అభియోగము చేయబడరాదు.

ఆదేశము లిచ్చుటకు కేంద్రప్రభుత్వమునకు అధికారము.

46. ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఎవరేని ఇతర ప్రాధికారికి లేదా ఎవరేని వ్యక్తికి లేదా వ్యక్తుల తరగతికి, కేంద్ర ప్రభుత్వము తాను అవసరమని భావించునట్టి ఆదేశములను ఒసగవచ్చును.

అధికారముల ప్రత్యాయోజనము.

47. కేంద్ర ప్రభుత్వము, 48వ పరిచ్ఛేదము క్రింద నియమములు చేయు అధికారమును మినహా, ఈ చట్టము క్రింద ఏవేని తన అధికారములను లేదా కృత్యములను, అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి విషయములకు సంబంధించి ఏవేని షరతులు ఉన్నచో అట్టి వాటికి అధ్యధీనమై, నిర్దిష్టపరచబడునట్టి ప్రాధికారి ద్వారా వినియోగించబడుటకు లేదా నిర్వర్తించుటకు ఆదేశించవచ్చును.

నియమములు చేయు అధికారము.

48.(1) ఈ చట్టపు నిబంధనలను అమలు జరుపుటకు, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించి, పైన పేర్కొనిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండా, ఈ క్రింద పేర్కొనిన అన్నీ లేదా వాటిలో వేటి కొరకైనను అట్టి నియమముల ద్వారా నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (హెచ్)లోని ఉప ఖండము (i) క్రింద నిర్ధిష్టపరచబడునట్టి వస్తువు యొక్క విలువ;

(బి) 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (పి) క్రింద నిర్ధిష్టపరచబడునట్టి ప్రాధికారి;

(సి) 4వ పరిచ్ఛేదపు ఖండము (డి) క్రింద బహుమతిని లేదా కానుకను అంగీకరించుట లేదా నిలిపి ఉంచుకొనుట;

(డి) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రాజకీయ స్వభావము కలిగిన వ్యవస్థాపనగా నిర్ధిష్టపరచబడు వ్యవస్థాపన యొక్క కారణము లేదా కారణములను నిర్దేశించు మార్గదర్శకములు;

(ఇ) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ)కు గల వినాయింపు నిబంధన క్రింద ఊహాజనిత వ్యాపారముగా భావించబడునట్టి కార్యకలాపములు లేదా వ్యాపారము;

(ఎఫ్) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద లెక్కించవలసి ఉండునట్టి పరిపాలన వ్యయముల అంశములు మరియు రీతి;

(జి) 9వ పరిచ్ఛేదపు ఖండము (సి) క్రింద ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తుల తరగతి లేదా అసోసియేషనుచే స్వీకరించబడిన విదేశీ అంశదాయపు మొత్తమునకు సంబంధించిన సమాచారమును సమర్పించవలసి యుండునట్టి కాలావధి మరియు రీతి;

(హెచ్) 9వ పరిచ్ఛేదపు ఖండము (ఇ) క్రింద ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తుల తరగతిచే స్వీకరించబడిన విదేశీ ఆతిధ్యమునకు సంబంధించిన సమాచారమును సమర్పించవలసి ఉండునట్టి కాలావధి మరియు రీతి;

(ఐ) 10వ పరిచ్ఛేదము క్రింద ఎవరేని వ్యక్తిపై తామీలు చేయబడవలసి యుండునట్టి కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు ప్రతి ఉండవలసిన రీతి;

(జె) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)క్రింద రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము మంజూరు లేదా పూర్వానుమతి ఒసగుటకైన దరఖాస్తు యొక్క ప్రరూపము మరియు రీతి;

(కె) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తుతో జతపరచవలసి యుండునట్టి రుసుము;

(ఎల్) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) యొక్క ఖండము (జి) క్రింద ధ్రువపత్రము మంజూరు లేదా పూర్వానుమతి ఒసగుటకు కొరకైన షరతులు మరియు నిబంధనలు;

(ఎమ్) 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) క్రింద విదేశీ అంశదాయమును ఉపయోగించు రీతి;

(ఎన్) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద విదేశీ అంశదాయమును నిహిత పరచవలసి ఉండు ప్రాధికారి;

(ఓ) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద విదేశీ అంశదాయము నిర్వహించ వలసి ఉండునట్టి కాలావధి మరియు రీతి;

(పి) 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము నవీకరణ కొరకైన దరఖాస్తు యొక్క ప్రరూపము మరియు రీతి;

(క్యూ) 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నవీకరణ ధృవపత్రము కొరకైన దరఖాస్తుతో జతపరచవలసి ఉండునట్టి రుసుము;

(ఆర్) 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద విహితపరచబడిన విధంగా పంపబడిన విదేశీ పైకపు మొత్తము విదేశీ మారకంలోని ప్రతి బ్యాంకు లేదా ప్రాధికృతుడైన వ్యక్తి ద్వారా దానిని స్వీకరించిన ప్రరూపము మరియు రీతి;

(ఎస్) ఈ చట్టము క్రింద రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము మంజూరు చేయబడిన లేదా పూర్వానుమతి ఒసగబడిన వ్యక్తి, 18వ పరిచ్ఛేదము క్రింద సమాచారము ఒసగవలసి ఉండు కాలావధి మరియు రీతి;

(టి) 19వ పరిచ్ఛేదము క్రింద ఏదేని విదేశీ అంశదాయము మరియు అట్టి అంశదాయమును ఏ రూపములో ఉపయోగించిన రీతిని తెలియజేయు లెక్కను నిర్వహించవలసిన ప్రరూపము మరియు రీతి;

(యు) 21వ పరిచ్ఛేదము క్రింద ఎన్నిక కొరకైన అభ్యర్థి ఇవ్వవలసిన సమాచారమును సమర్పించవలసి ఉండునట్టి కాలావధి మరియు రీతి;

(వి) 22వ పరిచ్ఛేదము క్రింద ఆస్తులను వినియోజనము చేయుటలో అనుసరించ వలసిఉండు రీతి మరియు ప్రక్రియ;

(డబ్ల్యు) 29వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద న్యాయ నిర్ణయము చేయవలసి ఉండునట్టి ఏదేని అధిహరణకు అధ్యధీనమై ఉండవలసిన హద్దులు;

(ఎక్స్) 32వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద పునరీక్షణ కొరకైన ప్రతి దరఖాస్తుతో జతపరచవలసి ఉండునట్టి రుసుము;

(వై) 41వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ఒక అపరాధమును రాజీ చేసుకొనుటకైన దరఖాస్తు ప్రరూపము మరియు రీతి మరియు దాని కొరకు రుసుము;

(జెడ్) 44వ పరిచ్ఛేదము క్రింద విహితపరచబడిన ప్రాధికారి ద్వారా సమర్పించ వలసి ఉండునట్టి రిటర్నులు మరియు వివరణల ప్రరూపము, రీతి మరియు కాలావధి;

(జెడ్-ఏ) విహితపరచబడునట్టి లేదా అపేక్షితమైన ఏదేని ఇతర విషయము.

**ఉత్తర్వులు మరియు నియమములు పార్లమెంటు సమక్షమున ఉంచవలసి ఉండుట.**

49. 5వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వును మరియు ఈ చట్టము క్రింద కేంద్రప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములో ఉన్నపుడు, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక్క సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములోగాని వరుసగా వచ్చు రెండు లేదా అంతకంటే ఎక్కువ అధివేశనములలోగాని చేరి ఉండవచ్చును. పైన చెప్పిన అధివేశనమునకు లేదా వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఉత్తర్వులో లేదా ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేదా ఉత్తర్వు లేదా నియమము చేయబడరాదని ఉభయసదనములు అంగీకరించిన యెడల, అటు పిమ్మట ఆ ఉత్తర్వు లేదా నియమము అట్లు మార్పుచేయబడిన ప్రరూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేదా సందర్భానుసారముగా అది ఎట్టి ప్రభావమును కలిగి యుండదు. అయినప్పటికి, అట్టి ఏదేని మార్పుగాని లేదా రద్దుగాని అంతకు పూర్వము ఆ ఉత్తర్వు క్రింద లేదా నియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

**కొన్ని సందర్భములలో మినహాయించుటకు అధికారము.**

50. సాధారణ ప్రజానీకము హితము దృష్ట్యా కేంద్ర ప్రభుత్వము, అవసరము లేదా ఆవశ్యకము అని భావించిన యెడల ఉత్తర్వు ద్వారా, అందు నిర్దిష్టపరచబడునట్టి షరతులకు అధ్యధీనమై, ఎవరేని వ్యక్తిని లేదా అసోసియేషనును లేదా వ్యవస్థాపనను (రాజకీయ పార్టీ కానట్టి) లేదా ఎవరేని వైయక్తిక వ్యక్తిని (ఎన్నిక కొరకైన అభ్యర్థి కానట్టి) ఈ చట్టపు అన్నీ లేదా ఏవేని కొన్ని నిబంధనల అమలు నుండి మినహాయించవచ్చును మరియు అవసరమైనపుడెల్లను తరచుగా అట్టి ఉత్తర్వును ప్రతిసంహరించవచ్చును లేదా మార్పు చేయవచ్చును.

**కొన్ని ప్రభుత్వ లావాదేవీలకు చట్టము వర్తించకుండుట.**

51. ఈ చట్టములో ఉన్నదేదియు, భారత ప్రభుత్వము మరియు ఏదేని విదేశము లేదా రాజ్య క్షేత్ర ప్రభుత్వము మధ్య ఏవేని లావాదేవీలకు వర్తించరాదు.

**ఇతర శాసనముల వర్తింపునకు ప్రతిబంధకము కారాదు.**

52. ఈ చట్టపు నిబంధనలు, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనలకు అదనముగా ఉండునేగాని న్యూనతపరచునవిగా ఉండవు.

ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

53.(1) ఈచట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏవేని ఇబ్బందులు ఏర్పడినచో, కేంద్రప్రభుత్వము అధికారిక రాజపత్రములో ఉత్తర్వును ప్రచురించుట ద్వారా ఆ ఇబ్బందులను తొలగించుటకు అవసరమని భావించునట్లుగా ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కానట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరములు ముగిసిన తరువాత, ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి ఉత్తర్వు ఏదియును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వును, అది చేయబడిన వెనువెంటనే పార్లమెంటు ఉభయసభల సమక్షము నందు ఉంచవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు. 1976లోని 49వది.

54.(1) విదేశీ అంశదాయము (క్రమబద్ధీకరణ) చట్టము, 1976 (ఇందు ఇటు పిమ్మట రద్దు చేయబడిన చట్టము అని పేర్కొనబడు) ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దు ఉన్నప్పటికిని,-

(ఎ) రద్దు చేయబడిన చట్టము క్రింద చేయబడిన లేదా తీసుకొనిన లేదా చేయబడినట్లు లేదా తీసుకొనబడినట్లు తాత్పర్యితమగు ఏదేని చర్య, ఈచట్టపు నిబంధనలకు అసంగతముగా లేకుండునంత వరకు ఈ చట్టములోని తత్సంబంధిత నిబంధనల క్రింద చేయబడిన లేదా తీసుకొనబడిన చర్యగా భావించబడవలెను;

(బి) రద్దు చేయబడిన చట్టపు 5వ పరిచ్ఛేదము క్రింద పూర్వానుమతి మంజూరు చేయబడిన రాజకీయ పార్టీ కానట్టియు, రాజకీయ స్వభావము గల ఏదేని వ్యవస్థాపన, కేంద్ర ప్రభుత్వము ద్వారా అట్టి అనుమతి ఉపసంహరించుకొన బడునంత వరకు ఈ చట్టపు 3వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎఫ్) క్రింద రాజకీయ పార్టీ కానట్టి అయితే రాజకీయ స్వభావము గల వ్యవస్థాపనగానే కొనసాగును;

(సి) రద్దు చేయబడిన చట్టపు 9వ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేయబడిన విదేశీ ఆతిథ్యమును స్వీకరించుటకు గల అనుమతి, కేంద్ర ప్రభుత్వము ద్వారా అట్టి అనుమతి ఉపసంహరించబడునంత వరకు, ఈ చట్టపు 6వ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేయబడిన అనుమతిగానే భావించబడ వలెను;

(డి) ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనంత వరకు, రద్దు చేయబడిన చట్టపు 10వ పరిచ్ఛేదము యొక్క ఖండము (ఎ) క్రింద ఏదేని విదేశీ అంశదాయమును స్వీకరించుట నుండి నిషేధించబడిన ఏదేని అసోసియేషను, ఈ చట్టపు 9వ పరిచ్ఛేదము క్రింద ఏదేని విదేశీ అంశదాయమును స్వీకరించుట నుండి నిషేధించబడిన అసోసియేషనుగానే భావించబడవలెను;

(ఇ) ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనంత వరకు, రద్దు అయిన చట్టపు 10వ పరిచ్ఛేదపు ఖండము (బి) క్రింద పొందిన అనుమతిని, కేంద్ర ప్రభుత్వము ద్వారా అట్టి అనుమతి ఉప సంహరించబడునంత వరకు ఆ విధముగానే కొనసాగునట్లు భావించవలెను.

(ఎఫ్) రద్దు అయిన చట్టపు 12వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఏదేని ఉత్తర్వు, ఈ చట్టపు 10వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఉత్తర్వుగానే భావించబడవలెను.

(జి) ఏదేని అసోసియేషనును లేదా ఎవరేని వైయక్తిక వ్యక్తిని మినహాయిస్తూ రద్దు అయిన చట్టపు 31 వ పరిచ్ఛేదము క్రింద జారీ చేయబడిన ఏదేని ఉత్తర్వు, అట్టి ఉత్తర్వు మార్పు చేయబడునంత వరకు లేదా ప్రతిసంహరించబడు నంతవరకు ఈ చట్టపు 50వ పరిచ్ఛేదము క్రింద ఉత్తర్వుగానే భావించబడ వలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2)లో నిబంధించబడినట్లు తప్ప, ఆ ఉప-పరిచ్ఛేదములో రద్దు ప్రభావము గురించిన ప్రత్యేక విషయములు పేర్కొనడం సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 6వ పరిచ్ఛేదమునకు భంగకరముగా లేదా దాని సాధారణ వర్తింపు విషయములో ప్రభావము కలిగి ఉండునదిగా ఉండరాదు.

1897లోని 10వ ది.

జి. నారాయణ రాజు,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.